# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 301, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -05 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఈసారి మరింత గ్రాండ్‌గా మేడారం జాతర, గోదావరి పుష్కరాలు



హైదరాబాద్ : సమ్మక్క - సారలమ్మ జాతర , గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. మంగళ వారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం లో ప్రీ బడ్జెట్ సమావేశంలో భాగంగా దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖల సమావేశం నిర్వహిం చారు. వందల కోట్ల రూపాయలతో చేపడుతున్న పనులు భవిష్యత్తులోనూ ఉపయోగపడేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలంటే ఇప్పటినుంచే అధికారులు అందుకు సంబంధించిన కసరత్తు ప్రారంభించాలని తెలిపారు. రాష్ట్రంలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాలు ఉన్నందున దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అర్బన్ పార్క్‌లను అభివృద్ధి చేయడం ద్వారా ఐటీ ఉద్యోగులు వారాంతాల్లో సేద తీరేందుకు ఉపయోగపడుతాయని తెలిపారు. టైగర్ రిజర్వ్ ప్రాంతాలు, అర్బన్ పార్కులు అభివృద్ధి చేసుకోవడం ద్వారా మిగతా..2లో

# శక్తి యాప్.. అదే దీని స్పెషాలిటీ..

### మహిళలకు రాజకీయాలకతీతంగా రక్షణ చర్యలు చేపడతాం..



- సీఎం చంద్రబాబు చేతులమీదుగా 'శక్తి యాప్ 'ను ఆవిష్కరించనున్నట్లు హెూంమంత్రి అనిత పేర్కొన్నారు
- మహిళలు, చిన్నారుల భద్రత కోసం ప్రత్యేక రక్షణ విభాగం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడి
- పని ప్రదేశాల్లో మహిళల భద్రత కోసం 2013 పీఓఎస్‌హెచ్ చట్టం అమలవుతోంది
- ప్రతి పదిమంది మహిళలతో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో మహిళలకు 50 శాతం ప్రాతినిధ్యం ఉంటుంది
- రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలలో ఏర్పాటు చేసిన అంతర్గత కమిటీలు 6,681




అమరావతి : : వైసీపీ ప్రభుత్వంలో పస లేని దిశ చట్టాన్ని పక్కన పెట్టి సరికొత్తగా శక్తి యాప్ ని తీసుకువస్తున్నట్లు హెూంమంత్రి వంగలపూడి అనిత మండలిలో ప్రకటించారు. నెట్ వర్క్ లేని రిమోట్ ప్రదేశాల్లో కూడా పనిచేసేలా ప్రత్యేకంగా యాప్ ని తీర్చిదిద్దుతున్నట్లు తెలియజేశారు. మార్చి 8వ తేదీన మహిళా దినోత్సవం సంద ర్భంగా మిగతా..2లో

## ఈ నెల 5, 6 తేదీల్లో మరోసారి ఢిల్లీకి సీఎం చంద్రబాబు



- 5న ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీ పయనం
- ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో సీఎం భేటీ
- అదేరోజు రాత్రి ఢిల్లీ నుంచి విశాఖపట్నంకు తిరుగు పయనం
- 6న ఉదయం దగ్గుబాటి వెంకటేశ్వరరావు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం
- ఆ రోజు మధ్యాహ్నం 1.50 గంటలకు విశాఖ నుంచి మళ్లీ ఢిల్లీకి చంద్రబాబు

## ఉక్రెయిన్ ట్రంప్ షాక్.. సైనిక సాయం నిలిపివేసిన అమెరికా



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ అధినేత జెలెన్స్కీకి గట్టి షాక్ ఇచ్చారు. రష్యాతో యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్‌కు అగ్రరాజ్యం అందించే సైనిక సాయాన్ని నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఓవల్ ఆఫీస్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్?స్కీకి, డొనాల్డ్ ట్రంప్కు మిగతా..2లో

## పాకిస్తానీ అని పిలవడం మత విశ్వాసాలను కించపరిచినట్లు కాదు: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: పాకిస్తానీ అని ఎవర్నైనా పిలిస్తే, అది మత విశ్వాసాలను కించపరిచినట్లు కాదు అని సుప్రీంకోర్టు తెలిపింది. మియాన్-తియాన్ లేదా పాకిస్తానీ అని పిలవడం హేళనకరమే అయినా, కానీ దాంట్లో మత విశ్వాసాలను దెబ్బతీసే ఉద్దేశం లేదన్నారు. జస్టిస్ బీవీ నాగరత్న మిగతా..2లో

## సహాయక చర్యల్లో కీలక పురోగతి



హైదరాబాద్ : : నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట మండలంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లో చిక్కుకున్న వారి కోసం ముమ్మరంగా చేపట్టిన సహాయక చర్య ల్లో కీలక పురోగతి కనిపించింది. మరమ్మతుల తర్వాత కన్వేయర్ బెల్ట్ తిరిగి పనిచేస్తున్నట్లు సమాచారం.

## 'తల్లికి వందనం' పథకంపై త్వరలోనే గైడ్ లైన్స్: మంత్రి లోకేశ్



- 'తల్లికి వందనం' పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామన్న మంత్రి
- పథకంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం
- ఈ పథకానికి బడ్జెట్ 2025-26లో రూ.9,407 కోట్లు కేటాయించినట్లు వెల్లడి

# డిజిటల్ అక్షరాస్యత రాష్ట్రంగా మారాలి:చంద్రబాబు

ప్రజల్లో డిజిటల్ అక్షరాస్యత పెంపొందించాలన్న చంద్రబాబు

వాట్సాప్ గవర్నెన్స్ సమర్థంగా ఉపయోగించుకునేలా చేయాలని సూచన

ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్‌లోనే పొందేలా చూడాలని ఆదేశం



అమరావతి : రాష్ట్రంలోని ప్రతి పౌరుడూ డిజిటల్ అక్షరాస్యుడిగా మారాలని, తద్వారా రాష్ట్రాన్ని సంపూర్ణ డిజిటల్ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా తీర్చి దిద్దాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. పీపుల్స్ పర్సెప్షన్, ఆర్టీజీఎస్ పైన మిగతా..2లో

## మహిళా సమాఖ్యలకు గుడ్‌న్యూస్.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. దేశంలోనే తొలిసారి



స్వయం సహాయక సంఘాలకు అద్దె ఆర్టీసీ బస్సులు

రాష్ట్రంలోని 4.32 లక్షల సంఘాల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది

"మహిళా శక్తి" పేరుతో పలు రకాల కార్యక్రమాలను అమలు చేయాలని నిర్ణయించింది

స్వయం సహాయక సంఘాల్లో 10-15 మంది మహిళలు ఉంటారు

హైదరాబాద్ : : తెలంగాణ ప్రభుత్వం మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయిస్తూ జీవో జారీ చేసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున 150 బస్సులను మహిళా సంఘాలకు అందివ్వనున్నారు.

## విద్యుత్ ఛార్జీలను పెంచిన పాపం జగన్ దే: గొట్టిపాటి రవి



- వైసీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారన్న గొట్టిపాటి రవి
- ఛార్జీలు వాళ్లే పెంచి, వాళ్లే ధర్నాలు చేస్తున్నారని విమర్శ
- కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచదని వ్యాఖ్య

# పొన్నూరులో సీరియల్ చోరీలు..




- నెల రోజుల వ్యవధిలో ఆరు చోరీలు...
- నిద్రమత్తులో నిఘా వ్యవస్థ..
- అంతర్ జిల్లా దొంగల ముఠా గా అనుమానం..
- భయభ్రాంతులకు గురవుతున్న పట్టణ ప్రజలు..

పొన్నూరు మార్చి 4 .జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో నెల రోజుల వ్యవధిలో ఆరు సీరియల్ చోరీలు జరిగాయి. వరుస దొంగతనాలు జరగటం తో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రధానంగా వ్యాపార వర్గాలు లక్షలాది రూపాయలు నష్టపోయి స్టేషన్ చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందని పెదవి విరుస్తున్నారు. పట్టణంలో పటిష్ట నిఘా వ్యవస్థ లేకపోవడం ఈ చోరీలకు ప్రధాన కారణమని పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. కనీసం ట్రాఫిక్ నియంత్రణ చేయలేని పోలీసు వ్యవస్థ చోరీల కట్టడి ఏమాత్రం చేస్తుందని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. పట్టణ ప్రాంతంలో ఇంటిలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ వ్యవస్థ ఉందా !..లేదా!. అని పలు అనుమానాలకు తావిస్తుంది. ఫిబ్రవరి మాసం మధ్యంతరం నుండి ఈనెల నాలుగో తేదీ వరకు ఆరు చోరీలు జరగటం గమనార్హం. ఈనెల లో పట్టణ పరిధిలోని 23వ వార్డులో ఓ మున్సిపల్ కార్మికుడి స్కూటర్ చోరీకి గురైంది. అలానే ఈనెల నాలుగు రోజుల వ్యవధిలోనే అంబేద్కర్ సెంటర్ సర్కిల్ కూతవేటు దూరంలో వైన్ షాప్ లో చోరీ ,బాపట్ల బస్టాండ్ వెనుక మరో






వైన్ షాపులో చోరీ అలానే అదే రోజు ఓ సూపర్ మార్కెట్లో చోరీలు జరిగాయి. గత నెల చివరి వారంలో రెండో వార్డ్ లో ఓ ద్విచక్ర వాహనం, తాసిల్దార్ కార్యాలయం ఎదురు కంప్యూటర్ షాపులో లాప్టాప్, సెల్ ఫోన్ చోరీలకు గురయ్యాయి. ఇలా సీరియల్ చోరీలు జరగటం పొన్నూరులో పరిపాటిగా మారింది. అర్బన్ పోలీస్ స్టేషన్లో సరిపడా సిబ్బంది లేక నిఘా వ్యవస్థ పనిచేయకపోవడంతో చోరీలు జరుగుతున్నాయని పోలీస్ అధికారులే చెప్పకనే చెబుతున్నారు. చోరీ వెంబడి చోరీ జరగడంతో పోలీసులకు ఈ సీరియల్ చోరీలు సవాల్ గా మారాయి. మంగళవారం తెల్లవారుజామున జరిగిన వైన్ షాప్ లో చోరీ ఘటనలో దొంగలు రెక్కీ నిర్వహించి చోరీకి ముందు సీసీ ఫుటేజీ వైర్లు ఒక పద్ధతి ప్రకారం తొలగించి చోరీ చేసినట్లు క్లూస్ టీం అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చోరీల వ్యవహారంలో దొంగలు చాకచక్యంగా ఎవరికి అనుమానం రాకుండా ముఖము కనబడకుండా జాగ్రత్త పడటం అంతరి జిల్లా దొంగల పనేనని స్పష్టమవుతుంది. పగటి వేళ్ళ రద్దీగా ఉండే ప్రాంతాలలో కొందరు దుండగులు ఎవరికి అనుమానం రాకుండా వినియోగదారుల వలె షాపులో చొరబడి చోరీలు చేస్తుండటం ఈ మధ్యకాలంలో పొన్నూరులో రెండు చోరీల ఘటనలే నిదర్శనం. పట్టణంలో ఇటీవల జరిగిన చోరీ ఘటనలు రాత్రి వేళల్లో జరగటం తో వ్యాపారస్తులు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రివేళ గస్తీ ముమ్మరం చేసి నేరాలను నియంత్రించాల్సిన పోలీసులు రాత్రి గస్తీలో కనబడకపోవటం వారి పనితీరు విమర్శలకు తావిస్తుంది. పోలీసులు చోరీలు చేసిన నేరస్తులను పట్టుకొని రికవరీ చేశారా?.. దొంగలు ఏ ప్రాంతం వారు అనే సమాచారం వెల్లడించకపోవడంపై పోలీసులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా పట్టణంలో నిఘా వ్యవస్థ పటిష్టం చేసి చోరీలు నియంత్రించే విధంగా ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఈ నెల 5, 6 తేదీల్లో మరోసారి ఢిల్లీకి సీఎం చంద్రబాబు

అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఈ నెల 5, 6 తేదీల్లో మరోసారి ఢిల్లీ వెళ్లనున్నారు. 5న ఉదయం గన్నవరం విమా నాశ్రయం నుంచి ఢిల్లీ పయనమవుతారు. ఆ రోజు ఢిల్లీలో ప్రధాని మోదీ, హోం మ ంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో ముఖ్య మంత్రి భేటీ అవుతారు. అదేరోజు రాత్రి ఢిల్లీ నుంచి విశాఖపట్నంకు చేరుకుంటారు. 6వ తారీఖున ఉదయం తన తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచి ంచిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత మ ధ్యా హ్నం 1.50 గంటలకు విశాఖ నుంచి మళ్లీ ఢిల్లీకి వెళతారు. అక్కడ వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, రాత్రికి అక్కడే బస చేస్తారు. 7వ తేదీన అమరావతికి చేరుకుని, వెలగపూడి సచివాలయంలో జరిగే కేబినెట్ సమా వేశంలో పాల్గొంటారు. చంద్రబాబు అధ్యక్షతన ఈ సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అవుతుంది.

# ఈసారి మరింత గ్రాండ్‌గా మేడారం జాతర, గోదావరి పుష్కరాలు

మొదటి పేజి తరువాయి

శాఖలకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. పురాతన దేవాలయాలను పునరుద్ధరించే పనులను ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ చేపట్టాలని సూచించారు. దేవాలయాల ద్వారా ప్రజల్లో భక్తి భావన పెరగడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చేయూతగా ఉంటుందని తెలిపారు. ప్రజల్లో భక్తి భావన పెంపొందితే క్రమశిక్షణకు అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆరు ప్రధాన దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌ల రూపకల్పనపై మంత్రులు చర్చించారు. అటవీ హక్కు చట్టం ద్వారా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చాం వారు సాగు చేసుకుంటున్న నేపథ్యంలో అటవీ శాఖతో సమన్వయం లేకపోవడం మూలంగా కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నట్టు గుర్తించాం. గిరిజన రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు, వివిధ పంటల సాగుతో అటవీ విస్తీర్ణాన్ని పెంచుకోవడం, సోలార్ విద్యుత్ ద్వారా గిరిజన రైతులు పంపుసెట్ల వినియోగం వంటి కార్యక్రమాలపై చర్చించేందుకు కొద్దిరోజుల్లోనే అటవీ, గిరిజన, ఉద్యాన, వ్యవసాయ, ఇంధన శాఖల అధికారులతో ఒక సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. పనులు పెద్ద సంఖ్యలో చేపట్టి పచ్చదనాన్ని కాపాడాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకొని చెక్ డ్యాములు, ఇతర పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం సూచించారు. హైదరాబాద్ మహానగరంతో పాటు పరిసరాల్లో 59 అర్బన్ పార్కులు ఉన్నాయి, ఒత్తిడిలో జీవించే నగర ప్రజలు ఉపశమనం పొందేందుకు వీటిని అభివృద్ధి చేయాలని.. అర్బన్ పార్కుల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలనుషించాలని మంత్రులు సంబంధిత అధికారులను ఆదేశించారు. వన అన్వేమహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలి, విద్యార్థులకు భాగస్వామ్యం కల్పించాలని సూచించారు. చిన్న చిన్న మొక్కలు కాకుండా రెండున్నర అడుగుల ఎత్తుకు తగ్గకుండా ఉన్న మొక్కలను నాటడం ద్వారా ఎక్కువ సంఖ్యలో బతికే అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీం, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రమా అయ్యర్, అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ డోబ్రియాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉక్రెయిన్ ట్రంప్ షాక్.. సైనిక సాయం నిలిపివేసిన అమెరికా

మొదటి పేజి తరువాయి

మధ్య ఇటీవల మీడియా ఎదుటే వాగ్వాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. రష్యాతో శాంతి చర్చలకు కీవ్‌పై ఒత్తిడి తెచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. కాగా, శాంతి స్థాపనపై అధ్యక్షుడు ట్రంప్ దృష్టి సారించారని వైట్‌హౌస్‌కు చెందిన ఓ అధికారి వెల్లడించారు. అమెరికా భాగస్వాములు కూడా ఆ లక్ష్యానికి కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉదని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా తాము సాయాన్ని నిలిపివేస్తున్నామని చెప్పారు. ఇది ఒక పరిష్కారాన్ని చూపిస్తుందని పేర్కొన్నారు. అయితే ఇది తాత్కాలికమేనని తెలిపారు. అయితే రష్యాతో యుద్ధంపై శాంతి, ఉక్రెయిన్‌లో అరుదైన ఖనిజాల తవ్వకాలకు సంబంధించి ట్రంప్‌తో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ గత శుక్రవారం వైట్‌హౌస్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇద్దరు నేతలు మీడియా, పలువురు దౌత్యవేత్తల సమక్షంలో రష్యా యుద్ధం గురించి గొడవపడ్డారు. మూడో ప్రపంచ యుద్ధంతో జూదం ఆడుతున్నారని, అమర్యాదగా ఉన్నారంటూ జెలెన్‌స్కీని ట్రంప్ నిందించగా, దానికి జెలెన్‌స్కీ దీటుగా బదులిచ్చారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ప్రస్తావిస్తూ హంతకుడితో రాజీ పడకూడదని అంటూ రష్యాపై ట్రంప్ వైఖరి ఏమిటని సూటిగా ప్రశ్నించారు. ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వడం కొనసాగించకపోతే అమెరికా 'భవిష్యత్తులో దాని ప్రభావాన్ని చవి చూస్తుంది' అని జెలెన్‌స్కీ చేసిన హెచ్చరికపై ట్రంప్ ఆయనను ఆపి 'మేమేమవుతామో మాకు చెప్పకండి. ఒక సమస్యను పరిష్కరించడానికి మేము ప్రయత్నిస్తున్నాం' అని అన్నారు. సామరస్యంగా ప్రారంభమైన సమావేశం వీరి వాదనలు, వాగ్వాదాలతో వేడెక్కడంతో ట్రంప్ సమావేశాన్ని ఆకస్మాత్తుగా ముగించారు. ఉక్రెయిన్ దురాక్రమణకు పుతిన్‌ను బాధ్యుడిని చేయాలంటూ జెలెన్‌స్కీ చర్చల సందర్భంగా పట్టుబట్టారు. అదే సమయంలో రష్యా రెండో దాడిని చేయదన్న తన నమ్మకాన్ని ట్రంప్ పునరుద్ఘాటించారు. దీంతో 10 నిమిషాల పాటు సమావేశంలో వాతావరణం వేడెక్కింది. 'నువ్వు చాలా చెడ్డ స్థితిలో ఉన్నావు, నీకు మరో అవకాశం లేదు' అని ట్రంప్ అనగా, తాను కార్డులు ఆడటం లేదని జెలెన్‌స్కీ బదులిచ్చారు. 'లేదు.. నువ్వు ఆటలు ఆడుతున్నావు. లక్షలాది మంది ప్రజల జీవితాలతో జూదం ఆడుతున్నావు. మూడో ప్రపంచ యుద్ధంతో జూదం ఆడుతున్నావు. నువ్వు చేస్తున్నదంతా నీ దేశాన్ని అగౌరవపరుస్తుంది, చాలామంది చెప్పినట్టు మీకు మద్దతు ఇచ్చిన దాని కంటే ఎక్కువ' అని ట్రంప్ బదులిచ్చారు. ఉక్రెయిన్‌కు కనుక అమెరికా మిలిటరీ సామగ్రి అందజేయకపోతే యుద్ధం రెండు వారాల్లో ముగిసేదని అన్నారు.

యుద్ధం ముగింపు.. చాలా దూరం

ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ముగించే ఒప్పందం చాలా చాలా దూరంలో ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆదివారంరాత్రి ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో తన సంబంధాలు దెబ్బతిన్నప్పటికీ అమెరికా మద్దతు కొనసాగుతుందని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు. అమెరికాతో తమ సంబంధాలు కొనసాగుతాయని తాను భావిస్తున్నానని, అవి సందర్భోచిత సంబంధాలు కావని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా నుంచి ఆర్థిక సాయం నిరంతరం కొనసాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, యుద్ధం ముగింపు చాలా దూరమన్న జెలెన్‌స్కీ వ్యాఖ్యలపై ట్రంప్ మండిపడ్డారు. ఇది వరస్ట్ స్టేట్‌మెంట్ అని దుయ్యబట్టారు. జెలెన్‌స్కీ శాంతిని కోరుకోవట్లేదని విమర్శించారు.

# పాకిస్తానీ అని పిలవడం మత విశ్వాసాలను కించపరిచినట్లు కాదు: సుప్రీంకోర్టు

మొదటి పేజి తరువాయి

సతీశ్ చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఓ ప్రభుత్వ ఉద్యోగిని పాకిస్తానీ అని పిలవడంతో అతను కేసును దాఖలు చేశారు. ఆ కేసులో ఇవాళ విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ అభిప్రాయాన్ని వెలుబుచ్చింది. జార?ండ్‌కు చెందిన ఓ ఉర్దూ ట్రాన్స్‌లేటర్ ఈ ఫిర్యాదును నమోదు చేశారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న నిందితుడికి.. సమాచారం ఇచ్చేందుకు ఇంటికి వెళ్లిన సమయంలో.. ప్రభుత్వ ఉద్యోగిపై ఆవేశానికి లోనయ్యాడు. ఆ ఉద్యోగి మతాన్ని దూషిస్తే కొన్ని వ్యాఖ్యలు చేశాడు. విధులను అడ్డుకున్నట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆ వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఐపీసీలోని 298(మతపరమైన విశ్వాసాలు), 504(అవమానకర ప్రవర్తన), 353(ఉద్యోగిపై దాడి) సెక్షన్ల కింద కేసు బుక్ చేశారు. ఈ కేసులో జార?ండ్ హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. పాకిస్తానీ అని పిలవడం అమర్యాదకరంగా ఉన్నా, అది మత విశ్వాసాలను దెబ్బతీసినట్లు కాదు అని సుప్రీం బెంచ్ తెలిపింది. శాంతికి విఘాతం కలిగించే రీతిలో నిందితుడు ప్రవర్తించలేదని కోర్టు చెప్పింది. ఐపీసీలోని 353 సెక్షన్ కింద నిందితుడికి శిక్ష విధించే అవకాశం లేదని కోర్టు పేర్కొన్నది.

# 'తల్లికి వందనం' పథకంపై త్వరలోనే గైడ్ లైన్స్: మంత్రి లోకేశ్



అమరావతి : కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకాన్ని త్వరలోనే అమలుచేయనుందని, ఇందుకు సంబంధించిన గైడ్ లైన్స్ ను త్వరలోనే ప్రకటిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. తల్లికి వందనం పథకంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ పథకానికి బడ్జెట్ 2025-26లో రూ.9,407 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఇక మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో వైసీపీ సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ బదులిచ్చారు. 'తల్లికి వందనం' సహా అన్ని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామన్న లోకేశ్.. నిరుద్యోగ భృతిపై సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంపై గత వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదని విమర్శించారు. చంద్రబాబు నేతృత్వంలో గత టీడీపీ హయాంలో 1.82 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాగే ఎట్టిపరిస్థితుల్లోనూ మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి తీరుతామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

# శక్తి యాప్.. అదే దీని స్పెషాలిటీ..

మొదటి పేజి తరువాయి



సీఎం చంద్రబాబు చేతులమీదుగా 'శక్తి యాప్ 'ను ఆవిష్కరించనున్నట్లు హోంమంత్రి అనిత పేర్కొన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం ప్రత్యేక రక్షణ విభాగం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈగల్ తరహాలో ఐజీ స్థాయి ఐపీఎస్ అధికారి దీనికి నేతృత్వం వహిస్తారన్నారు. మహిళలకు రాజకీయాలకతీతంగా రక్షణ చర్యలు చేపడతామని ఆమె స్పష్టం చేశారు. మహిళల భద్రత విషయంలో రాజీపడబోమన్నారు. దిశ యాప్ తో గత ప్రభుత్వంలో రక్షణ ఉండేదన్న వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి వ్యాఖ్యలపై హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. దిశ చట్టం కింద ఫిర్యాదు చేసిన కేసు ఒక్కటైనా ఉందా? 'దిశ' కేవలం ప్రచారానికే పరిమితమైందన్నారు. ఐదేళ్లలో దిశ చట్టాన్ని ఎందుకు చేయలేదు? అంటూ సూటిగా ప్రశ్నించారు. దిశ యాప్‌కు చట్టబద్ధత ఎక్కడుంది? ఎంతమందిని యాప్ ద్వారా కాపాడారు? వివరాలు చెప్పాలని హోంమంత్రి డిమాండ్ చేశారు. వేధింపులు జరిగితే దిశ చట్టం కింద ఫిర్యాదు చేసిన కేసు ఒక్కటైనా ఉందా? అని అడిగారు. పని ప్రదేశాల్లో మహిళల భద్రత కోసం 2013 పీఓఎస్‌హెచ్ చట్టం అమలవుతోందని హోంమంత్రి అనిత వెల్లడించారు. 2019-24 వరకూ ఈ చట్టం కింద 85 కేసులు నమోదైనట్లు తెలిపారు. 41ఎ సీఆర్ పీసీ/35(3) కింద 72 మందికి బీన్ఎస్ఎస్ నోటీసులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. మొత్తం ఈ చట్టం ప్రకారం అందిన ఫిర్యాదుల మేరకు దర్యాప్తు చేసి కేసు నమోదు చేసి 24 మందిని అరెస్ట్ చేశామని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అడిగిన ప్రశ్నకు హోంమంత్రి అనిత సమాధానం చెప్పారు. 2024 సెప్టెంబర్ నుంచి 2025 జనవరి వరకూ కమిటీలకు వచ్చిన ఫిర్యాదుల సంఖ్య మొత్తం 50 అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక 2024లో మొత్తం 30 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 23 మందికి నోటీసులివ్వగా.. ఐదుగురిని ఇప్పటివరకూ అరెస్ట్ చేసినట్లు స్పష్టం చేశారు. వేధింపులు, దాడులకు పాల్పడిన వారిపై ఫిర్యాదు చేయడానికి జిల్లా స్థాయి స్థానిక ఫిర్యాదు కమిటీ, అంతర్గత ఫిర్యాదు కమిటీ అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి పదిమంది మహిళలతో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో మహిళలకు 50 శాతం ప్రాతినిధ్యం ఉంటుందని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలలో ఏర్పాటు చేసిన అంతర్గత కమిటీలు 6,681 గా తేల్చి చెప్పారు. రాష్ట్ర పునర్ విభజన తర్వాత ఏపీ వ్యాప్తంగా 26 ఎల్సీ, ఐసీ కమిటీలు ఏర్పాటయ్యాయన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పని ప్రదేశాల్లో రక్షణకు సంబంధించిన చట్టపరమైన పరిణామాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు హోంమంత్రి తెలిపారు. ఏదైనా ఇబ్బంది జరిగినపుడు చెప్పుకోవడానికి భయపడి ఆగిపోకుండా అవగాహన కలిగించి వారికి న్యాయం చేస్తామనే భరోసా అందిస్తామన్నారు. స్త్రీ,శిశు సంక్షేమ శాఖను అడగాల్సిన ప్రశ్నలను వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి హోంమంత్రిని అడుగుతున్నారన్నారు. ఏ ప్రశ్న ఎవరిని అడగాలో అవగాహనతో ఉంటే బాగుంటుందన్నారు. శాసన మండలిలో మంగళవారం వైసీపీ ఎమ్ఎల్‌సీలు వరుదు కళ్యాణి, ఏసురత్నంల ప్రశ్నలకు హోంమంత్రి అనిత ధీటుగా బదులిచ్చారు.

# మహిళా సమాఖ్యలకు గుడ్‌న్యూస్.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. దేశంలోనే తొలిసారి

మొదటి పేజి తరువాయి




ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల కేటాయింపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్వయం సహాయక సంఘాలకు బస్సులను కేటాయిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. తొలి విడతలో 150 మండల సమాఖ్యలకు బస్సులు కేటాయించనున్నారు. త్వరలో మిగిలిన 450 సమాఖ్యలకు ఆర్టీసీ అద్దె బస్సులు ఇవ్వనున్నారు. ఒక్కో బస్సుకు రూ.77,220 అద్దె చెల్లించనుంది తెలంగాణ ఆర్టీసీ. ప్రభుత్వం గ్యారంటీ.. ఈ బస్సుల కొనుగోలుకు కూడా ప్రభుత్వమే బ్యాంకు గ్యారంటీ ఇవ్వనుంది. దేశంలోనే తొలిసారిగా స్వయం సహాయక సంఘాలకు అద్దె ఆర్టీసీ బస్సులు రానున్నాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న పరేడ్ గ్రౌండ్ వేదికగా 50 బస్సులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ పాల్గొననున్నారు. మహిళలకు ప్రోత్సాహం.. మహిళలకు స్వయం ఉపాధి కల్పించి వారిని ఆర్థికంగా ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలంగాణ ప్రభుత్వం విశ్వసిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే స్వయం సహాయక సంఘాలకు అనేక పథకాలు, కార్యక్రమాల ద్వారా సహాయం అందిస్తుంది. మహిళలకు సహకారం.. బ్యాంకు లింకేజీ ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తుంది. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఉపాధి అవకాశాలు కల్పించడానికి సహాయపడుతుంది. మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తుంది. ప్రభుత్వం "మహిళా శక్తి" పేరుతో పలు రకాల కార్యక్రమాలను అమలు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని 4.32 లక్షల సంఘాల కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారుచేశారు. సంఘాలు ఇలా.. గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కోసం స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేశారు. స్వయం సహాయక సంఘాల్లో 10-15 మంది మహిళలు ఉంటారు. సభ్యులు క్రమం తప్పకుండా సమావేశమై, పొదుపు చేస్తారు. పొదుపు చేసిన మొత్తాన్ని సభ్యులకు అవసరమైనప్పుడు రుణంగా ఇస్తారు. ఇవే కాకుండా బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుంటారు. గ్రామంలో సంఘాలు అన్ని కలిపి వీవో (గ్రామ సమాఖ్య) కింద పనిచేస్తాయి. మండల స్థాయిలో.. మండల సమాఖ్య ఉంటుంది. జిల్లా స్థాయిలో.. జిల్లా సమాఖ్య ఉంటుంది. సమాఖ్యలకు ఆదాయం.. ప్రస్తుతం ప్రభుత్వం మండల సమాఖ్యలకు బస్సులు అందజేస్తోంది. తొలుత 150 మండలాలకు అందివ్వనున్నారు. వీటి పనితీరు, ఆదాయం పరిశీలన తర్వాత అన్ని మండలాలకు విస్తరింపజేసే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆర్టీసీలో ప్రైవేట్ బస్సులకు అద్దె చెల్లిస్తున్నారు. ఇప్పుడు మండల సమాఖ్యలకు ఇవ్వడం ద్వారా ఆ ఆదాయం మహిళలకు వెళ్లనుంది. మండల సమాఖ్యల అధ్యక్షురాళ్లు, కార్యదర్శులు, కోశాధికారులు వీటిని పర్యవేక్షించే అవకాశం ఉంది.

# సహాయక చర్యల్లో కీలక పురోగతి

మొదటి పేజి తరువాయి

సొరంగం కూలినప్పుడు ఈ బెల్ట్ పాడైపోయిన విషయం తెలిసిందే. దీంతో రెండ్రోజుల పాటు తీవ్రంగా శ్రమించిన ఇంజినీర్లు ఎట్టకేలకు మంగళవారం రీస్టార్ట్ చేశారు. సొరంగంలో మట్టి తవ్వకంలో ఈ కన్వేయర్ బెల్ట్ అత్యంత కీలకంగా పనిచేస్తుందని అధికారులు చెబుతున్నారు. బెల్ట్ సెట్ కావడంతో టన్నెల్‌లో బురద, మట్టి తొలగింపుతో పాటు సహాయక చర్యల్లో వేగం పెరగనుంది. మరోవైపు.. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ఆచూకీని గుర్తించేందుకు పలువిధాలా గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ టెక్నాలజీ ద్వారా సొరంగం స్కానింగ్ చేస్తుండగా.. ఐదుచోట్ల మెత్తని భాగాలు ఉన్నట్లు స్కానింగ్‌లో గుర్తించారు. టీబీఎం ముందు భాగం, దెబ్బతిన్నభాగంలో ఐదు మెత్తని భాగాలను గుర్తించారు. దీంతో చిక్కుకుపోయిన వారు అక్కడే ఉన్నట్లుగా సహాయక సిబ్బంది భావిస్తున్నారు.

# డిజిటల్ అక్షరాస్యత రాష్ట్రంగా మారాలి:చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ ప్రగతి గురించి సమీక్షించారు. రాష్ట్రంలో ప్రజలందరూ వాట్సాప్ గవర్నెన్స్ సులభంగా ఉపయోగించుకునేలా, ప్రభుత్వం నుంచి ఏ సేవ కావాలన్నా అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కల్పిస్తోందన్నారు. దీనిపై ప్రజల్లో ఇంకా కొంత అవగాహన తక్కువగా ఉందని, ప్రజలందరూ సమర్థవంతంగా వాట్సాప్ గవర్నెన్స్‌ను విరివిగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు జిల్లా కలెక్టర్లందరూ బాధ్యత తీసుకుని తమ జిల్లాలో ప్రజల్లో వాట్సాప్ గవర్నెన్స్‌ను పెద్ద ఎత్తున ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాలు, సచివాలయ సిబ్బంది ద్వారా ఆయా ప్రాంతాల్లో దీని గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు కేవలం ప్రభుత్వం నుంచి సేవలు పొందడమే కాదని, ఫిర్యాదులు, అర్జీలు కూడా పెట్టుకోవచ్చని సీఎం అన్నారు. ఈ సదుపాయం గురించి కూడా ప్రజలకు వివరించాలన్నారు. నిరక్షరాస్యులు కేవలం తమ ఫిర్యాదును వాయిస్ ద్వారా కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వానికి తెలిపే సదుపాయాన్ని త్వరలో కల్పించబోతున్నామని తెలిపారు. పౌరుల్లో డిజిటల్ అక్షరాస్యత పెరిగితే వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగిత కూడా పెరుగుతుందన్నారు. వాట్సాప్ ద్వారా ప్రస్తుతం 200 రకాలైన సేవలు ప్రజలకు అందిస్తున్నామని ఐటీ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెలాఖరు లోపు మరో 150 అదనపు సేవలు కల్పిస్తామని తద్వారా వాట్సాప్ ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు 350కి చేరుతాయన్నారు. తదుపరి దశలో మొత్తం 500 సేవలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును పెద్ద ఎత్తున ఉపయోగించుకుని వన్ స్టేట్ వన్ యాప్ విధానంలో ప్రజలకు అన్ని సేవలు కేవలం ఒక ప్లాట్‌ఫాంలో లభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, వ్యవసాయశాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, అటవీశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్. సీఎం కార్యదర్శులు ముద్దాడ రవిచంద్ర, పీఎస్ ప్రద్యుమ్న, రాజమౌళి, హోంశాఖ ఐటీ సెల్ ఐజీ శ్రీకాంత్, ఐజీ ఈగల్ ఆర్ కె రవికృష్ణ, సీఈఓ వి. కరుణ, ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ ఎం. మాధురి తదితరులు పాల్గొన్నారు.ద

# విద్యుత్ ఛార్జీలను పెంచిన పాపం జగన్ దే: గొట్టిపాటి రవి



అమరావతి : విద్యుత్ ఛార్జీల పెంపు పాపం మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిదేనని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి అన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు వాళ్లే పెంచి, వాళ్లే ధర్నాలు చేసి, వాళ్లే ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని అన్నారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో విద్యుత్ ఛార్జీల పెంపు అంశంపై వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానమిచ్చారు. తమ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచబోదని గొట్టిపాటి తెలిపారు. వైసీపీ సభ్యులు అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేసింది వైసీపీనే అని అన్నారు. రైతులకు పగటిపూట విద్యుత్ ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

# బీజేపీ అంటే నమ్మకం కాదు.. అమ్మకం: కేటీఆర్

హైదరాబాద్: బీజేపీ అంటే నమ్మకం కాదు అమ్మకమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ని తుక్కు కింద తెగనమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీసీఐని పునఃప్రారంభిస్తామని మాటిచ్చి, ఓట్లు, సీట్లు దండుకుని చివరికి స్క్రాప్ కింద అమ్మేస్తారా అంటూ నిలదీశారు. సీసీఐపైనే కోటి ఆశలు పెట్టుకుని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న నిరసనలు కేంద్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా? వారి ఆర్థనాదాలు వినిపించడం లేదా మండిపడ్డారు. ఎంతో విలువైన యంత్ర పరికరాలను పాత ఇనుప సామాన్ల కింద లెక్కకట్టి ఆన్‌లైన్‌లో టెండర్లు పిలవడం, సీసీఐ సంస్థ గొంతు కోయడమేనన్నారు. నిర్మాణ రంగంలో సిమెంటుకున్న డిమాండ్ దృష్ట్యా సీసీఐని ప్రారంభించి కార్మికులను కాపాడాలని బీఆర్ఎస్ పదుల సార్లు కేంద్రమంత్రులకు మొరపెట్టుకున్నా కనికరించకపోవడం ఆదిలాబాద్‌కు వెన్నుపోటు పొడవడమేనని చెప్పారు. 772 ఎకరాల భూమి, 170 ఎకరాల్లో టౌన్ షిప్, 48 మిలియన్ లైమ్ స్టోన్ నిల్వలతో సకల వనరులున్న సంస్థను అంగడి సరుకుగా మార్చేసిన కేంద్రానికి ఉద్యోగులు, కార్మికుల గోస తగలక మానదన్నారు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే దాకా కార్మికులతో కలిసి ఉద్యమిస్తాం.. సంస్థ పరిరక్షణ కోసం ఎంతవరకైనా పోరాడతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

తుక్కు కింద అమ్మకానికి ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీ..

ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రోత్సాహం అందించి వాటిని ఆదుకోవాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అండగా నిలుస్తున్నది. అస్మదీయులకు ప్రభుత్వ సంస్థలను కట్టబెడుతూ ఉద్యోగులను రోడ్డుపాలు చేస్తున్నది. కార్పొరేట్‌కు అప్పగించే పనుల్లో భాగంగా ఆదిలాబాద్ సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)ని ప్రభుత్వం అమ్మకానికి పెట్టేందుకు సిద్ధమైంది. ఈ మేరకు మూతబడిన సీసీఐ యంత్ర సామగ్రిని స్క్రాప్ కింద వేలం వేయడానికి టెండర్లను ఆహ్వానించింది. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం సిమెంటుకు డిమాండ్ భారీగా ఉంది. ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమను ప్రారంభించడానికి అన్ని వనరులు ఉన్నాయి. సీసీఐని ప్రారంభిస్తే 2,500 మందికి ప్రత్యక్షంగా, మరో 2,500 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. సీసీఐని ప్రారంభించాలని గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి పలుమార్లు విజ్ఞప్తి చేసింది. పరిశ్రమ పునఃప్రారంభానికి రాయితీలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జోగు రామన్నతో పాటు ఇతర బీఆర్ఎస్ నేతలు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండేలను కలిసి అనేకసార్లు వినతిపత్రాలు అందజేశారు. కానీ, మోదీ సర్కారు స్పందించలేదు. ఈ నేపథ్యంలో తాజాగా వేలాది మంది ఉపాధిని పట్టించుకోకుండా, స్థానికుల మనోభావాలను లెక్కచేయకుండా పరిశ్రమను కేంద్రం ప్రభుత్వం విక్రయించేందుకు చర్యలు చేపట్టింది.

రెండోసారి స్క్రాప్ వేలం

కేంద్రంలోని మోదీ సర్కారు ఈ పరిశ్రమను అమ్మేందుకు మూడేండ్ల నుంచి ప్రయత్నాలు చేస్తున్నది. మొదటిసారి స్క్రాప్ ఈ-వేలంలో భాగంగా 2022 మే 5న ఆన్‌లైన్‌లో బిడ్లను ఆహ్వానించింది. కేంద్రం నిర్ణయానికి వ్యతిరేకంగా బీజేపీ మినహా అన్ని పార్టీల నాయకులు అఖిలపక్షంగా ఏర్పడి ఆందోళనలు చేపట్టారు. దీంతో అప్పట్లో వేలం ప్రక్రియ నిలిచిపోయింది. మరోసారి ఈ టెండర్లను కేంద్రం పిలిచింది. ఈ నెల 7 నుంచి టెండర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేసుకోవచ్చని సూచించింది. మూతబడిన ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమలో 71 పరికరాలకు సంబంధించి వేలం ప్రారంభ ధర రూ.43.30 కోట్లు ఉంటుందని అధికారులు తెలియజేశారు. దీంతో జిల్లా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పునఃప్రారంభానికి అవకాశాలున్నా..

ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమ పునఃప్రారంభించడానికి అన్ని అవకాశాన్నా కేంద్ర ప్రభుత్వం కక్ష్యపూరిత ధోరణిని అవలంబిస్తున్నది. జాతీయ రహదారి-44 ఆనుకొని ఉన్న ఈ పరిశ్రమ నుంచి మహారాష్ట్రతోపాటు ఇతర ఉత్తరాది రాష్ట్రాలకు సిమెంట్ తరలించేందుకు రోడ్డు, రైలు మార్గం అందుబాటులో ఉన్నది. 772 ఎకరాల భూములు, 170 ఎకరాల్లో టౌన్‌షిప్, 48 మిలియన్ టన్నుల లైమ్‌స్టోన్ నిల్వలూ ఉన్నాయి. పరిశ్రమకు అవసరమైన విద్యుత్తుతోపాటు నీటి వనరులు ఉన్నాయి. సిమెంటు తయారీకి అపారమైన వనరులున్నా కేంద్ర ప్రభుత్వం మొండివైఖరితో పరిశ్రమను విక్రయానికి పెట్టడంపై కార్మిక సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సీసీఐని సందర్శించిన కేంద్ర మాజీ మంత్రి హన్స్‌రాజ్‌తోపాటు ఎన్నికల ప్రచారంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా పరిశ్రమను పురఃప్రారంభిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేస్తున్నారు.

# ఈనెల 6న తెలంగాణ మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్ : : బడ్జెట్ సమావేశాలు దగ్గర పడుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. అందుకోసం ఈనెల 6న కేబినెట్ మీటింగ్ నిర్వహించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ఈ సమావేశం జరగనుంది. కాగా ఈ సమావేశంలో ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల బిల్లు , ఎస్సీ వర్గీకరణ అంశాలను చర్చించనున్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పలువురు మంత్రులతో కలిసి ఢిల్లీ వెళ్ళి ప్రధాని మోడీ తో రాష్ట్రంలోని పలు కీలక ప్రాజెక్టులపై చర్చించగా.. వాటిపై కేబినెట్ లో సీఎం చర్చించనున్నారు. అదే విధంగా మార్చ్ 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు లబ్ది చేకూరేలా మరిన్ని కొత్త పథకాలు తీసుకు రానున్నట్టు సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆయా పథకాలపై కూడా ఈ బేటీలో చర్చించనున్నారు ప్రభుత్వ పెద్దలు. ఈనెల 2వ వారంలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ అంశాలు కూడా ఈ చర్చలో కీలకంగా ఉండనున్నాయని తెలుస్తోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వస్తున్న బీసీ రిజర్వేషన్ల బిల్లుకు బడ్జెట్ సమావేశాల్లో ఆమోదముద్ర వేయనున్నారు. ఈ బిల్లుకు ఎలాగైనా పార్లమెంటులో చట్టబద్ధత కల్పించి రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు వెళ్లాలని సర్కార్ ధృఢ నిశ్చయంతో ఉన్న విషయం తెలిసిందే.

# గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్...



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు నగరంలో డ్రోన్ కెమెరాల గస్తీతో ట్రాఫిక్ నిబంధనల అమలుపై నిరంతర పోలీస్ నిఘాగుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఈస్ట్ ట్రాఫిక్ మరియు లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంటర్, హిమని సెంటర్, పల్నాడు బస్టాండ్ సెంటర్, ఎత్తు రోడ్డు, పూలకొట్ల బజారు, నల్లచెరువు ప్రధాన రహదారి, దర్గా సెంటర్ మొదలగు ప్రాంతాల్లో డ్రోన్ గస్తీ నిర్వహించి ఆయా ప్రదేశాల్లో వాహనాల కదలికలు మరియు పార్కింగ్ సరళిని పరిశీలించడం జరిగింది.గుంటూరు నగరంలో ఇక నుండి నిరంతరం డ్రోన్ కెమెరాలతో గస్తీ నిర్వహించడం జరుగుతుందని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వేగంగా వెళ్లే వాహనం యొక్క నెంబర్ ప్లేట్ ని కూడా కనిపెట్టే గలిగే సామర్థ్యంతో ఉన్న డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తూ ఈ డ్రోన్ గస్తీ నిర్వహిస్తున్నామని ఈస్ట్ ట్రాఫిక్ సీఐ గారు తెలిపారు.అతివేగం మరియు ప్రమాదకరంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, రేసింగ్ చేయడం వంటి చర్యలను కట్టడి చేసే దిశగా ఈ డ్రోన్ గస్తీ నిర్వహిస్తున్నామని, ఎవరైనా పైన పేర్కొన్న విధంగా చేస్తే డ్రోన్ కెమెరాలోని దృశ్యాల ఆధారంగా వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరిస్తున్నట్లు ఈస్ట్ ట్రాఫిక్ సీఐ తెలిపారు. ఆటో డ్రైవర్లు వాహనాలను ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వారికి కేటాయించిన నిర్ణీత స్థలంలో కాకుండా రోడ్లపై నిలుపుతూ ఇతర వాహనదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగే విధంగా చేస్తున్నట్లు గమనించడం జరిగింది.అట్టి వారిపై చర్యలు తీసుకోబడతాయి.వారు తమకు కేటాయించిన స్థలంలో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలి. ఆయా ప్రదేశాల్లోని వివిధ వ్యాపార సముదాయాల వారు, షాపుల వారు వాహనాలను తమ షాపుల ముందు రోడ్లపై ట్రాఫిక్ కు అంతరాయం కలిగేవిధంగా పార్కింగ్ చేపిస్తున్నట్లు పరిశీలించడం జరిగినది. వారు తగిన పార్కింగ్ స్థలాన్ని అధికారుల వద్ద నుండి కేటాయించుకోవాలని, లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు హెల్మెట్ ధరించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం అనేది బాధ్యతగా భావించాలని లేనియెడల నూతన మోటార్ వాహనాల చట్ట ప్రకారం భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల్లో
## నెలకొన్న సమస్యలపై కొనసాగుతున్న సిపిఎం సర్వే



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : పార్టీ ఆధ్వర్యంలో గ్రామ సమస్యలపై సర్వేలు రెండవ రోజు సిపిఎం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలపై మార్చి 1 నుండి చివరి వరకు ప్రజా సమస్యలపై సర్వేలు సందర్భంగా అమరచింత మండలంలోని కొంక నోనిపల్లి గ్రామంలో మంగళవారం సర్వే సర్వే నిర్వహించినట్లు సిపిఎం మండల కార్యదర్శి జి ఎస్ గోపి నాయకులు వెంకటేష్ అజయ్ తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి జిఎస్ గోపి మండల నాయకులు బి వెంకటేష్ ఎస్ అజయ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై గ్రామంలో ఒకటో వార్డులో పడిపోయిన ఇండ్ల మధ్యలో ముండ్ల చెట్లు మొలిచి పెద్దగా కావడం జరిగింది వాటిని తొలగించి వార్డులో పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా నాలుగవ వార్డు లో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఇండ్ల ముందల మురుగునీళ్లు పారుతున్నాయి. నడిచేదారులు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తుంది కనుక నూతన డ్రైనేజీని నిర్మించి సీసీ రోడ్లు నూతనంగా వేయాలని అదేవిధంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మంచినీటి సౌకర్యం క్రమం తప్పకుండా ఉండేటట్లు చూడాలని కోరారు. గ్రామం నుండి కురుమూర్తి జాతర వెళ్లే రహదారి లో తాత్కాలికంగా రోడ్డును నిర్మించారు రోడ్డు రంధ్రం పడి యధావిధిగా నీళ్లు పారుతున్నాయి. కనుక బ్రిడ్జ్ నిర్మించి ప్రజలకు రాకపోకలకు అంతరాయం కలగకుండా చేయాలని కోరారు. గ్రామంలో అంగన్వాడి భవనం లేక కిరాయి ఇండ్లలో నడుస్తుంది కనుక భవనం నిర్మించి చిన్నపిల్లలకు సమస్య లేకుండా చేయాలని ప్రాథమిక పాఠశాలలో వానాకాలం వస్తే స్కూల్లో నీళ్లు అక్కడే ఆగిపోయే పరిస్థితి ఉంది కనుక స్కూల్లో మట్టి వేసి క్లీన్ చేయాలని గ్రామంలో రైతులకు సాగునీరు లేక ఎన్నో ఏండ్లుగా ప్రభుత్వం సంఘం బండా రిజర్వాయర్ నుండి సాగునీరుకు కాలువ తీయడం జరిగింది ఇప్పటికి కూడా ఆ కాల్వలో సాగునీరు రావడం లేదు కనుక రైతులకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సర్వేలో వచ్చిన సమస్యల పై శనివారం రోజు గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి డి మహేష్ మొగిలి అన్న అంజిరెడ్డి మోహన్ నాగరాజు శివ హరీష్ విష్ణు వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై వివక్ష
## కారణంగానే రిజర్వుడ్ సీట్లు కేటాయించడం లేదు



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో దళితుపై రాజకీయ వివక్ష కారణంగానే మునిసిపాలిటీలో దళితులకు రిజర్వుడు సీట్లు కేటాయించడం లేదని ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణ మాదిగ ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలో రెండు వార్డు కౌన్సిలర్ల రిజర్వేషన్ కోసం సంతకాల చేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ జనాభా 2011 జనాభా లెక్కల ప్రకారం 1500 జనాభా ఉండడం జరిగింది.జనగణన జరిగి 14 సంవత్సరాలు అవుతుంది కనుక ఇప్పుడు సుమారు 2000 పైన దళితుల జనాభా ఉంది కనుక మున్సిపాలిటీ కేంద్రంలో జనాభా ధమాష ప్రకారం దళితులకు ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో రెండు ఎస్సీ రిజర్వుడు వార్డు కౌన్సిలర్ సీట్లు కేటాయించబడాలి. కానీ ఒక్క వార్డు కౌన్సిల్ సీటు కూడా లేకపోవడం వల్ల దళితులకు చాలా అన్యాయం జరిగింది కాబట్టి ఇక ముందు రాబోవు మున్సిపల్ ఎలక్షన్లలో జనాభా దామాషా ప్రకారం ఆత్మకూర్ మున్సిపాలిటీ పట్టణంలో మాకు రెండు ఎస్సీ రిజర్వ్ వార్డ్ కౌన్సిలర్ కేటాయించాలని. అలాగే దళితులు అత్యధికంగా ఉన్న ఐదో వార్డును ఎస్సీ రిజర్వుడు చేయాలని తెలియజేస్తున్నాం ఆత్మకూరు గ్రామపంచాయతీ అయినప్పటి నుండి ఇప్పటివరకు ఆత్మకూర్ మున్సిపాలిటీ అయిన తర్వాత కూడా సర్పంచ్ ఎస్సీ రిజర్వ్ రాలేదు. ఇప్పుడు మున్సిపాలిటీ అయిన తర్వాత కూడా మున్సిపాలిటీ చైర్మన్ ఎస్సీ రిజర్వుడు రాలేదు ఇక ముందైన రాబోవు మున్సిపాలిటీ ఎలక్షన్లలో మున్సిపల్ చైర్మన్ ఎస్సి రిజర్వ్ చేయాలని ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు ప్రజాభిప్రాయాలు సంతకాలు సేకరణలో కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు.

## జనం రిపోర్టర్ వార్తకు స్పందన.

మొగల్తూరు, ( జనం రిపోర్టర్ ) : జనం దినపత్రికలో దుర్వాసనతో మొగల్తూరు పంట కాలువ... వార్త ప్రచురితం కావడంతో మొగల్తూరు మండలానికి చెందిన ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు స్పందించారు.శివారు ప్రాంతం అయిన మొగల్తూరు ప్రధాన పంట కాలువ దుర్వాసనతో కంపుకొడుతోంది. పంట కాలువ లో తూడు పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని జనం రిపోర్టర్ వార్తాపత్రిక లో వచ్చిన కథనం అధికారుల్లో చలనం తెప్పించింది. ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ మోహన్ జనం రిపోర్టర్ ప్రతినిధితో మాట్లాడుతూ లిఫ్టింగ్ ద్వారా మంచినీటి ప్రాజెక్టుకు పంట కాలువ నీరు ను ఆంజనేయ స్వామి గుడికి ఎగువ నున్న పులపర్తి వారి తోట వంతెన సమీపం నకు మోటార్ పంపు ను మారుస్తున్నట్లు గా ఎలక్ట్రికల్ అధికారులకు షిఫ్టింగ్ కొరకు లెటర్ ద్వారా కోరి యున్నామని అనుమతి వచ్చిన వెంటనే త్వరలోనే ఇక్కడ నుండి లిఫ్టింగ్ వాటర్ విధానం ను అక్కడకు మారుస్తామని వివరణ ఇచ్చారు.

## హసన్ పర్తి లో
## ఘనంగా ఎమ్మెల్యే నాగరాజు జన్మదిన వేడుకలు
## పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి

హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : యంగ్ డైనమిక్ లీడర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజా నాయకుడు వర్ధన్నపేట శాసనసభ్యులు, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు జన్మదిన సందర్భంగా హసన్ పర్తి డివిజన్ లో బస్టాండ్ ఆవరణంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో తమ అభిమాన నాయకుడికి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ అనంతరం. పింగిలి వెంకట్రాం నరసింహ రెడ్డి. మరియు మహేందర్ రెడ్డి. తిరుపతి. డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ మాట్లాడుతూ తమ నియోజకవర్గం మరియు మండల అభివృద్ధి పథకంలో ముందుకుపోతూ నిరంతరాయం కృషి చేస్తున్నారంటూ ఇలాగే ఆయురారోగ్యాలతో ముందు ముందు రాజకీయంగా ఎదగాలని కోరుకుంటూ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు కేకులను తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు పో రెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మాజీ మార్కెట్ చైర్మన్ విస%శీ% సురేందర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు మదన్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు మంద రాజు,జయగిరి గ్రామ అధ్యక్షులు రామంచ ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలేపాక అశోక్, రేణు కుంట్ల అశోక్, కొత్తకొండ వెంకటేష్, సౌరం చరణ్ తేజ, పోగుల రాజ్ కుమార్,హసన్ పర్తి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు,మాజీ డివిజన్ అధ్యక్షులు, మహిళా అనుబంధ సంఘాలు.యూత్ కాంగ్రెస్ నాయకులు. మరియు హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. ఎస్సీ బీసీ మైనారిటీ. ప్రజా ప్రతినిధులు. సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆకస్మికంగా రికార్డులు తనిఖీ.
## ఎంఇఓలు సత్యనారాయణ దొర,టి.సూరారెడ్డి



రాజవొమ్మంగి, ( జనం రిపోర్టర్ ) : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం సామాజిక తనిఖీల్లో భాగంగా ఎంఇఓలు సత్యనారాయణ దొర,టి సూరారెడ్డి లు మిడ్డేమీల్స్ రికార్డులు, ప్రతి తరగతి తిరుగుతూ విద్యార్థుల హాజర్లను తనిఖీ చేశారు అనంతరం స్కూల్ కి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు



ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థులతో వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని నూటికి నూరుశాతం పాస్ అవ్వాలని ఆకాంక్షించారు మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని,అలసత్వం వహిస్తే సహించేది లేదని సిబ్బందిని హెచ్చరించారు స్టాక్ రూంలో బియ్యం,కోడి గుడ్లను రికార్డులు ప్రకారం ఉన్నాయే లేదో పరిశీలించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ ఎస్ఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్,ఎస్ఆర్పి శ్రీనివాస్,కమిటీ సభ్యులు పాపాని బద్రి,ఉపాధ్యాయులు ఉన్నారు

## రాజవొమ్మంగి బస్ షెల్టర్
## స్థలాన్ని పరిశీలించిన తహశీల్దార్ ఎ సత్యనారాయణ



రాజవొమ్మంగి, ( జనం రిపోర్టర్ ) : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక బస్ షెల్టర్ ప్రాంగణాన్ని మంగళవారం మండల తహశీల్దార్ ఎ సత్యనారాయణ పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సోమవారం పిఓ కట్టా సింహాచలం రాజవొమ్మంగి పర్యటనలో భాగంగా ఆదివాసీ సంఘాల నాయకులు ఆయన్ని కలిసి రాజవొమ్మంగిలో బస్ షెల్టర్,టాయిలెట్లు లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు ఈ నేపథ్యంలో పిఓ కట్టా సింహాచలం ఆదేశాల మేరకు బస్ షెల్టర్ స్థలాన్ని మండల తహశీల్దార్ పరిశీలించారు నివేదికను ఉన్నతాధికారులు అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో గంపా నాగరాజు ఈక శ్రీనివాస్,సిబ్బంది ఉన్నారు

## రాజవొమ్మంగిలో టిడిపి విజయోత్సవ సంబరాలు



రాజవొమ్మంగి, ( జనం రిపోర్టర్ ) : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో మంగళవారం ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయాన్ని పురస్కరించుకుని స్థానిక తెదేపా కార్యాలయం వద్ద మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన కార్యకర్తలు సమక్షంలో విజయోత్సవ సభ నిర్వహించారు కేక్ కటింగ్ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు మాట్లాడుతూ నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీషా విజయభాస్కర్ సారధ్యంలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెదిరెడ్ల సత్యనారాయణ,జెట్టి మధు,మరిచర్ల శ్రీనివాస్,సింగిరెడ్ల వీరబాబు, నానాజీ,లోవరాజు,ముప్పన మోహన్, తదితరులు పాల్గొన్నారు

## కబ్జాదారులకు తొత్తులుగా
## వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్,టిపిఓ,
## సబ్ రిజిస్టర్ లను వెంటనే సస్పెండ్ చేయాలి

భూ బకాసురులను వదిలి పెట్టేదిలేదు.కె.విజయరాములు సిపిఐ జిల్లా కార్యదర్శి.

సిపిఐ నిరవధిక ఆందోళనకు కదులుతున్న అధికార యంత్రాంగం.



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఆత్మకూరు మున్సిపాలిటీలో జరుగుతున్న భూ కబ్జాలకు తొత్తులుగా మారిన మున్సిపల్ కమిషనర్,టిపిఓ,సబ్ రిజిస్ట్రార్లను తక్షణమే సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా నేత ఏ.భాస్కర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక ఆందోళన 6వ రోజు మంగళవారం కూడ కొనసాగింది. సిపిఐ నిరవధిక ఆందోళనకు జిల్లా అధికార యంత్రాంగం కదులుతుంది.జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణం నిర్మాణం ఆపాలని కలెక్టర్ ఆదేశాల మేరకు బాబా కాలనీలో మాజీ ఎంపీపీ బంగారు శ్రీను రోడ్డుపై అక్రమంగా నిర్మిస్తున్న ప్రదేశానికి మున్సిపల్ అధికారులు వెళ్లి అక్రమ కట్టడా నిర్మాణాన్ని ఆపి జిల్లా కలెక్టర్ కి అక్కడి ఫోటోలు పంపారు.అధికారులు వెళ్లిపోయిన తర్వాత అక్రమ నిర్మాణ పనులు మళ్ళీ కొనసాగడం కోసం మెరుపు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా నేత ఏ. భాస్కర్ మాట్లాడుతూ పట్టణంలోని బాబా కాలనీకి అడ్డంగా నిర్మిస్తున్న టీఎన్జీవో బిల్డింగ్ పక్కల గల 20 ఫీట్ల రోడ్డు కబ్జాకు కారకులైన బంగారు శ్రీనివాసులకు సహకరిస్తున్న ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్,టి పి ఓ.సబ్ రిజిస్టర్ వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో అనేక వెంచర్ల లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 10% భూములను మాజీ చైర్మన్,వైస్ చైర్మన్ మరియు కొంతమంది సిండికేట్ గా అవతారం ఎత్తి కబ్జాలకు పాల్పడ్డారని అందుకు కారకులైన వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని ప్రజా ఉద్యమం జరుగుతుందని ఈ కబ్జాలపై ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి నిజా నిజాలు తేల్చాలని డిమాండ్ చేశారు.సిపిఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు మాట్లాడుతూ కబ్జాదారులు ఎంతటి వారినైనా ఎన్ని రోజులైనా ప్రజా క్షేత్రంలో దోషులుగా నిలబెట్టుతామని అంతవరకు వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయ రాములు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి , ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మోష, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కార్యదర్శి గీతమ్మ ,సౌలు, లక్ష్మీనారాయణ, కుమార్, శేఖర్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జె రావు మెమోరియల్ సొసైటీ
## ట్రస్ట్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు పెన్నులు,ఫైల్స్ అందజేత



రాజవొమ్మంగి ( జనం రిపోర్టర్ ) : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని అన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమ హైస్కూల్లో చదువుతున్న పదవతరగతి విద్యార్థులకు ఎస్ జె రావు (సాధు జనార్దన రావు) మెమోరియల్ సొసైటీ వారి తరుపున పెన్నులు,సర్టిఫికెట్లు పెట్టుకోడానికి ఫైల్స్ అందజేయడంలో భాగంగా మంగళవారం బోర్నగూడెం ఆశ్రమ స్కూల్ ఉపాధ్యాయులు ఎస్ వి కోటేశ్వరరావు అధ్యక్షతన పదవతరగతి విద్యార్థులకు పెన్నులు,సర్టిఫికెట్లు పెట్టుకోడానికి ఫైల్స్ అందజేశారు ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థులకు పరీక్షల్లో ఒత్తిడికి గురి కాకుండా ఎగ్జామ్స్ వ్రాయాలని తెలుపుతూ మోటివేషన్ క్లాస్ ఇచ్చినట్లు కోటేశ్వరరావు తెలియజేసారు ఈ సంస్థ ద్వారా 250 మందికి పెన్నులు,ఫైల్స్ అందజేసామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడారపు కృష్ణ,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## సింగరేణిలో మారుపేర్ల
## సమస్య పరిష్కారం కేవలం కాంగ్రెస్ తో సాధ్యం...

త్వరలో సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 04. సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అవుతుంది. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకువెళ్లాం త్వరలో సమస్యకు పరిష్కారం చూపుతామని, కార్మికుల పిల్లలకు హామీ ఇచ్చిన రామగుండం ఎమ్మెల్యే మఖాన్ సింగ్. ఎన్నో సంవత్సరాలుగా సింగరేణిలో మారుపేరుల సమస్యతో కారుణ్య నియమ కింద రావలసిన ఉద్యోగాలను యాజమాన్యం ఇవ్వకుండా కార్మికులను ముప్పు తిప్పలు పెడుతుందని, కార్మికుల పిల్లలు రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మఖన్ సింగ్ కి వారి బాధను తెలియపరిచారు. వెంటనే దానికి సానుకూలంగా ఎమ్మెల్యే స్పందించి సింగరేణి కార్మికులు అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా ఇష్టం, ఇట్టి విషయాన్ని తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లను, చాలా తొందరలో వీరికి న్యాయం జరుగుతుంది అని తెలిపారు. ఎవరు కూడా బాధపడద్దు ఇది మన ప్రభుత్వం, కచ్చితంగా మీకు ఉద్యోగాలు ఇప్పించడం నా బాధ్యత అని పేర్కొన్నారు. అందరూ కూడా ధైర్యంగా ఉండాలి, ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అవుతుంది చేసి చూపిస్తాం, గత ప్రభుత్వం లాగా హామీలు ఇచ్చి వెనుకాడేది లేదు, 30 సంవత్సరాలు కార్మికుడు పనిచేసినప్పుడు లేని మారుపేరు ఇప్పుడెక్కడిది, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కూడా సింగరేణి సిఎండి బలరాం తో మాట్లాడారు. త్వరలో మంచి వార్త మీరు వింటారు అని, కార్మికుల పిల్లలకు ధైర్యాన్ని ఇచ్చిన రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మాఖన్ సింగ్. ఇందుకుగాను కార్మికుల పిల్లలు రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మఖన్ సింగ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# కేజీబీవి పాఠశాలను సందర్శించిన చేవెళ్ళ నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ) : నవాబ్ పేట్ మండలంలోని కేజీబీసీ పాఠశాలలో ఎలుకల కాటు గురైన విద్యార్థులను ఈ రోజు భీమ్ భరత్ పరామర్శించడం జరిగింది. విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపించాలని ఎంఈఓ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ కి చెప్పడం జరిగింది. ఏదైనా సమస్యలు ఉంటే చెప్పాలని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారికి చెప్పడం జరిగింది.



ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, బి బ్లాక్ అధ్యక్షుడు పోలీస్ మధుసూదన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి , మండల ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి , సంజీవరెడ్డి, రాష్ట్ర యూత్ జనరల్ సెక్రెటరీ గణపురం ప్రసాద్ కుమార్, యూత్ మండల అధ్యక్షుడు తలారి శేఖర్, చిట్టి గిద్ద మాజీ ఎంపిటిసి ఇక్బాల్ , కర్ణం రఘు, ,బందయ్య గౌడ్, శేఖర్, లక్ష్మణ్ ,అశోక్, శ్యామ్, యాదగిరి, దాన నర్సింలు, పుల్లగూర ప్రభాకర్ రెడ్డి,పడమటి గోపాల్ రెడ్డి, అంతి రెడ్డి గారి బుచ్చిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు...

# భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ
## రాష్ట్ర వ్యాప్తంగా పైలట్ ప్రాజెక్టుగా భూముల రీ సర్వే
## 22 ఏ భూములపై మంత్రివర్గం నిర్ణయం మేరకు చర్యలు



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. శాసనసభ ప్రశోత్తరాల సమయంలో భూముల రీ సర్వే అంశంపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం 6688 గ్రామాలలో తప్పులు తడకగా భూముల రీ సర్వే ప్రక్రియను కొనసాగించిందన్నారు. సర్వే పూర్తయిన తర్వాత యజమానులు నుండి వచ్చే అభ్యంతరాలను తెలిపేందుకు 60 రోజుల గడువును 21 రోజులకు కుదించిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాస్ పుస్తకాలపై, సరిహద్దు రాళ్ళ పై తన బొమ్మ వేసుకోవాలనే పిచ్చితో జగన్మోహన్ రెడ్డి హడావిడిగా రీ సర్వే చేశారన్నారు. దీంతో భూ విస్తీర్ణానికి సంబంధించిన సమస్యలు సరిహద్దు వివాదాలు, భూ యజమానుల పేర్లు దిద్దుబాటు, భూమి వర్గీకరణ సమస్యలు, తలెత్తడంతో యజమానులు తీవ్ర అసంతృప్తి చెందారని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అర్జీలు స్వీకరించిందని చెప్పారు. గ్రామసభల ద్వారా సుమారు 2,79,712 అర్జీలు వచ్చాయని తెలిపారు. గ్రామ సభల ద్వారా వచ్చిన 2,79,712 అర్జీలలో ఇప్పటివరకు 2,57,881 అర్జీలను పరిష్కరించామని తెలిపారు. మిగిలిన 21,831 అర్జీలను మార్చి 31లోగా పరిష్కరించే దిశగా ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు చెప్పారు. వచ్చిన అర్జీలలో భూమి విస్తీర్ణంలో ఉన్న హెచ్చు, తగ్గులకు సంబంధించి 99,216 అర్జీలు రాగా వాటిలో 89,473 అర్జీలను పరిష్కరించాం అన్నారు. జాయింట్ ఎల్పీఎమ్(ల్యాండ్ పార్సిల్ మ్యాప్) సమస్యపై 64,441 అర్జీలు రాగా అందులో 57,527 అర్జీలను పరిష్కరించామని చెప్పారు. పేర్లు మార్పు, వ్యక్తిగత వివరాలు, భూమి వర్గీకరణ వంటి రెవెన్యూ అంశాలకు సంబంధించి 1,16,055 అర్జీలు రాగా అందులో1,10,881 అర్జీలను పరిష్కరించామని చెప్పారు ఒకే ఎల్పీఎమ్ లో వేర్వేరు భూ యజమానులు ఉండడంతో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. జాయింట్ ఎల్పీఎమ్ లను విడగొట్టి రిజిస్ట్రేషన్ కు అనుకూలంగా మార్చేందుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ సబ్ డివిజన్ సిటిజన్ సర్వీసులను ప్రవేశపెట్టామని చెప్పారు. సబ్ డివిజన్ చేసుకునే భూ యజమానులకు 2025 జనవరి నుండి జూన్ నెల వరకు ఆరు నెలల పాటు ఫీజు నుండి మినహాయింపు నిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. భూ యజమానులు ఇబ్బంది లేకుండా తమ భూములను సబ్ డివిజన్ చేయించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు ఇప్పటివరకు సబ్ డివిజన్ కోసం 71,337 దరఖాస్తులు రాగా 62,816 దరఖాస్తులను పరిష్కరించి నట్లు తెలిపారు.జనవరి 20 నుండి ప్రారంభించిన రీ సర్వేలో ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకొని గత ప్రభుత్వంలో జరిగిన తప్పులకు ఆస్కారం లేకుండా పక్కా ప్రణాళికా బద్ధంగా రీ సర్వే చేస్తున్నట్లు వివరించారు. ప్రతి గ్రామాన్ని బ్లాకులుగా విభజించి ఒక్కొ బ్లాక్ లో 200 నుండి 250 ఎకరాల వరకు రీ సర్వే నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఒక్కొ బ్లాక్ కు ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్వో, ఒక విఆర్ ఏ ను నియమించామన్నారు. అధికారులు ఆ బ్లాక్ లో ఉన్న రైతులందరితో కలిపి ఒక వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రీ సర్వే చేసే ముందు రైతులందరికీ నోటీసులు ఇచ్చి రోజుకు 20 ఎకరాలు మాత్రమే సర్వే చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.సర్వేయర్లు ప్రతి పోలంలోకి వెళ్లి పక్కాగా సర్వే నిర్వహిస్తున్న తెలిపారు. కూటమి ప్రభుత్వం చేసే భూముల రీ సర్వేలో ఎటువంటి తప్పులకు అస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 690 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా రీసర్వే పనులు సాగుతున్నట్లు తెలిపారు. చేస్తు దశల వారీగా అన్ని గ్రామాల్లో రీ సర్వేను మూడేళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. నిషేధిత భూముల జాబితా 22 ఏ 1(సి)లో పెట్టిన భూములపై నిర్ణయం తీసుకునేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. పసంఘం సిఫార్సులతో నిషేధిత జాబితాలోని భూములపై తగిన నిర్ణయం తీసుకొని ప్రజలకు న్యాయం చేస్తామని అన్నారు.

# మక్బుల్ ను సన్మానించిన బార్ అసోసియేషన్..



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం అంజుమాన్ కమిటీ అధ్యక్షుడు గా ఎన్నికైన న్యాయవాది మక్బుల్ బేగ్ ను మంగళవారం స్థానిక సివిల్ కోర్టు ఆవరణంలో పొన్నూరు బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పొందుగల జయరావు మాట్లాడుతూ న్యాయవాదిగా ఉంటూ సేవా దృక్పథంతో అంజుమాన్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన మక్బుల్ బేగ్ మరింత సమాజ సేవ చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ప్రేమతో సన్మానించిన బార్ అసోసియేషన్ సభ్యులకు అంజుమన్ కమిటీ మక్బుల్ బేగ్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు సదాశివరావు ,కృష్ణ, శ్రీనివాసరావు పలువురు పాల్గొన్నారు.

# మాట ఇస్తే మాట తప్పని నైజాం....
## 29.5 కోట్లతో లక్ష్మీ నగర్ అభివృద్ధి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మంగళవారం మేదర్ బస్తి , ఉల్లిగడ్డ బజార్, అబ్దుల్ కలాం స్టాచ్యూ, కళ్యాణ్ నగర్, లక్ష్మీ నగర్, వెంకటేశ్వర సైకిల్ టెక్స్, లో " తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ " నిధుల నుండి 29.5 కోట్లతో యు జి డి, సెంట్రల్ లైటింగ్, అండర్ గ్రౌండ్ డ్రైనే, రోడ్స్, పనులను పరిశీలించిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లక్ష్మీ నగర్ ప్రాంతానికి బొందల గడ్డగా మార్చిన విషయం వ్యాపారస్తులకు, ప్రతి ఒక్కరికి తెలిసిన విషయం మే ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మడమ తిప్పకుండా, లక్ష్మీ నగర్ వ్యాపారస్తుల సహకారంతో అభివృద్ధి అభివృద్ధి చేస్తున్నాం లక్ష్మీ నగర్ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్, వాటర్ లైన్, జరుగుతున్న పనుల వల్ల కొంత ఇబ్బంది పడ్డ పూర్తిస్థాయిలో రాబోయే తరాల భవిష్యత్తు కోసం ఆలోచించి 30 నుండి 40 సంవత్సరాల వరకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు నడవడం జరుగుతుందని ఈ యొక్క లక్ష్మీ నగర్ ను ఇంకా అద్భుతంగా చేసే విధంగా దృష్టిలో



పెట్టుకొని, ఈరోజు లక్ష్మీ నగర్ ప్రాంత వ్యాపారస్తుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరుగుతుందని,సుమారుగా 6 నుంచి 7 నెలల పనులు మొదలై తర్వాత అన్ని ప్రాంతాలలో రోడ్లు, డ్రైనేజీ విషయంలో పర్యటిస్తూ చిన్న పైపునుండి మొదలు పెట్టుకున్నట్లయితే పెద్ద స్థాయిలో ఉన్న పనులను కూడా భవిష్యత్ తరాల కోసం ఆలోచనతో ముందుకు వెళ్తున్నాం,గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలననే రామగుండం నియోజకవర్గం, అందులో భాగంగా లక్ష్మీ నగర్ ప్రాంతంలో అభివృద్ధి వెనుక పడడం కారణం గత పాలకుల నిర్లక్ష్యం అనేసి ప్రజలు అధికారులు చెప్తా ఉన్నారు.ఎన్నడు లేనివిధంగా, ఎక్కడ లేని విధంగా పకడ్బందీగా పనులు జరుగుతున్నాయి దయచేసి లక్ష్మీ నగర్ ప్రాంత ప్రజలు, రామగుండం నియోజకవర్గం ప్రజలు వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు కూడా జరిగే అభివృద్ధి కార్యక్రమాలను సహకరించి, ఈ రాష్ట్రంలో రామగుండం నియోజకవర్గంనికి ముందు భాగంలో ఉండే విధంగా చేసుకొని బాధ్యత మన అందరి పైన ఉందని తెలియజేశారు.రోడ్లను లక్ష్మీ నగర్ ప్రాంతంలో ఉన్నటువంటి వ్యాపారస్తులు ఎవరైనా కానీ ఇతర పనుల కోసం రోడ్లను పగలగొట్టే ప్రయత్నం చేస్తే, మున్సిపల్ అధికారులు ఐదు లక్షల రూపాయలు జరిమానా వేస్తారు,ఈ రోడ్లను కాపాడుకునే బాధ్యత మీ అందరి పైన ఉంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఆయాల వేతనాలు విడుదల చేయాలని సి డి పిఓ కార్యాలయం ముందు ధర్నా



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత ఆత్మకూరు మదనాపురం కొత్తకోట మండలాల్లో పనిచేస్తున్న అంగన్వాడీ ఆయాలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని మంగళవారం సిఐటి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. 2021 జూలై నెల నుండి డిసెంబరు వరకు అంగన్వాడి ఆయాలకు పెండింగ్ లో సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అధికారులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ 2021 సంవత్సరం నుండి జులై నెల డిసెంబర్ వరకు ఆత్మకూరు ప్రాజెక్టు పరిధిలోని కొత్తకోట మదనపురం అమరచింత మండలాల్లో పనిచేస్తున్న పదిమంది ఆయాలకు ఐదు నెలపాటుగా వేతనాలు విడుదల చేయకపోవడంతో ఆందోళన గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు వేతనాలు పెండింగ్లో ఉన్నాయి విడుదల చేయాలని పలుమార్లు ఆత్మకూరు సిడిపిఓ కు జిల్లా అధికారి డి డబ్ల్యూ కు వినతి పత్రాలు ఇచ్చిన ప్రయోజనం లేకుండా పోతుందని ఆయన విమర్శించారు దాదాపుగా మూడు సంవత్సరాల నుండి వేతనాలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆయన అన్నారు 2024 సంవత్సరం మార్చి నుండి 2025 జనవరి నెల వరకు మినీ అంగన్వాడి టీచర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించిన వారికి పది నెలపాటు వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా వెంటనే అమలు చేయాలని కోరారు సామాజిక వర్గమైన ఎస్సీ ఎస్టీలు చెందినవారికి పెండింగ్ వేతనాలు విడుదల చేయడంలో అధికారులు మొండి వైఖరి మానుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అరుణ గాయత్రి రామేశ్వరి మనిషా శిరీష రాజేశ్వరి ప్రేమలత సైదాబీ హుస్సేన్ బి జయమ్మ అనిత కవిత మధురిమ ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 25వ. డివిజన్లో 3 కోట్ల" టియుఎఫ్ఐడిసి " నిధులతో సిసి రోడ్ల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 04. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ 25వ. డివిజన్లో ప్రజలను కలిసి వారి యొక్క



కష్టసుఖాలు తెలుసుకొని, మౌలిక సదుపాయాలతో పాటు ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టిస్తానని, సుమారు 3 కోట్ల రూపాయలతో "తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ " నిధులతో సిసి రోడ్లు డివిజన్లో ప్రారంభించామని, ఇంకా అండర్ గ్రౌండ్, డ్రైనేజీలు మిగిలిన సిసి రోడ్లు పూర్తి చేస్తామని బృందావన్ కాలనీ, ఫైర్ స్టేషన్ పక్కన ఉన్న గుడిసెలు, చంద్రబాబు కాలనీ, సాయి నగర్, ఆర్టీసీ కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పిల్లలతో కలిసి పాఠశాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పూర్వ 45వ. డివిజన్ కార్పొరేటర్ దాసరి ఉమాదేవి- సాంబమూర్తి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నూరులో ఒకేరోజు రెండు చోరీ లు...



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున ఒకేరోజు రెండు చోరీలు జరగటం పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ కూత వేటు దూరంలో ఒక వైన్ షాప్ తో పాటు సూపర్ మార్కెట్లో దుండగులు చొరబడి ముందుగా సిసి కెమెరా వైర్లు తొలగించి అనంతరం షట్టర్ల తాళాలు పగల కొట్టి చోరీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ శ్రీహరి గుంటూరు నుంచి వేలిముద్ర నిపుణులను రప్పించి విచారణ కొనసాగిస్తున్నారు. పొన్నూరు పట్టణ ప్రధాన కూడలి ప్రాంతంలో రెండు చోరీలు ఒకేసారి జరగటం వ్యాపారవర్గాలు భయాందోళనకు గురవుతున్నారు. పట్టణం నడిబొడ్డున రెండు చోరీలు జరగటం పోలీసులపై పట్టణ ప్రజలు బహిరంగంగా ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఒకేరోజు రెండు చోరీలు ఎలా జరిగాయి?.. తెలిసిన



వారు చేశారా?.. అంతర్ జిల్లా నేరస్తులు పూనుకున్నారా అనే కోణంలో పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. వైన్ షాపులో సుమారు యాభై వేల రూపాయలు, మద్యం బాటిళ్లు చోరీకి గురైనట్లు తెలిసింది. సూపర్ మార్కెట్లో 20వేల నగదు తో పాటు సరుకులు దోచుకెళ్లినట్లు నిర్వాహకులు తెలిపారు. పొన్నూరు పట్టణ ప్రాంతంలో 10 రోజుల వ్యవధిలో ఐదు చోరీలు జరగటం పట్టణ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పటిష్ట నిఘా వ్యవస్థ లేకపోవటమే చోరీలు పరంపరి కొనసాగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పట్టణ పోలీసులు రాత్రివేళ పటిష్ట నిఘాను ఏర్పాటు చేసి చోరీలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోం.....
## ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం....




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 04. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని పలు ఇంటర్మీడియట్ కళాశాలలు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు కొన్ని ప్రైవేట్ కళాశాలలు హాల్ టికెట్స్ ఇవ్వకుండా మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇలాంటి కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని విద్యాధికారులను ఆయన డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ ప్రైవేటు కళాశాలల ఆగడాల గురించి ఇంటర్ బోర్డ్ కార్యదర్శి దృష్టికి సోమవారం రోజున ఏఐఎస్ఎఫ్ గా తీసుకపోవడం వల్ల, సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు.ఇంటర్మీడియట్ హాల్ టికెట్స్ ఇవ్వలేదని విద్యార్థులు బాధపడవద్దని గూగుల్ లో టీజీబీఐఇ అని టైప్ చేసి హాల్ టికెట్ నెంబర్ , డేట్ అఫ్ బర్త్ అప్లోడ్ చేసి గెట్ హాల్ టికెట్ అని సర్చ్ చేసి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోగలరని ఆయన సూచించారు. హాల్ టికెట్ పై కళాశాలకు సంబంధించిన స్టాంపు లేకున్నా కూడా పరీక్ష రాసే అవకాశం ఇంటర్ బోర్డు కార్యదర్శి కల్పించారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఇంటర్మీడియట్ కళాశాలల తీరు మార్చుకొని విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వాలని , లేనిపక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రామగుండం కార్పొరేషన్ కార్యదర్శి ఎల్కపల్లి సురేష్, కార్పొరేషన్ అధ్యక్షులు మాతంగి సాగర్, న్యాతరి పవన్, గాజుల వినయ్, బూడిద శ్రీపాద తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
## తెదేపా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్



రాజవొమ్మంగి, (జనం రిపోర్టర్) :ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం 77,461 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారని మండల ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విజయానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ,కూటమి పార్టీల అదేశాలు అలాగే రంపచోడవరం నియోజకవర్గం ఎంఎల్ఏ మిరియాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు రాజవొమ్మంగి మండలంలో పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకు కృషి చేసిన కూటమి నాయకులకు,కార్యకర్తలకు ముఖ్యంగా బూత్ ఇంచార్జీలు 30 ఓటర్స్ పిఓసి ఇన్చార్జీలు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా మండల తెలుగుదేశం పార్టీ తరపున ఆయన ధన్యవాదాలు తెలియజేశారు

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
బుధవారం - 05 -మార్చి-2024

## జనసేన పార్టీ ఆవిర్భాసభను విజయవంతం చేద్దాం: వడ్రాణం



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు పాల్గొని మాట్లాడుతూ ఈ 12వ తేదీన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ%శీ% సందర్భంగా 14వ తేదీన పిఠాపురంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పొన్నూరు నియోజకవర్గ నుంచి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం చలో పిఠాపురం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి అప్పారావు, దేశంశెట్టి సూర్య, చేబ్రోలు మండల అధ్యక్షులు చందు శ్రీరాములు, పొన్నూరు టౌన్ నాయకులు సింగంశెట్టి శంకర్, చేబ్రోలు పున్నారావు, ఆదేళ్ల వాసంతి, మిరియాల చంద్రకాంత్,ఆకుల గోపి, మండల జనసేన పార్టీ నాయకులు గరికపాటి చిన్నారి, ఎలవర్తి వెంకటేశ్వరరావు, సుధా వసంత్, వెన్ను రామారావు, సొంగ సత్యనారాయణ, పోకల వెంకట నరసయ్య, మాధవరెడ్డి నాగరాజ్, పళ్ళచోల చక్రధర్, చేబ్రోలు మండల నాయకులు గట్టుపల్లి సుజిత్, గోవాడ మోహన్రావు, తోటకూర అంకమ్మరావు, తుపాకుల నాగబాబు, శ్రీరంగపురం శ్రీనివాస్, మట్టుపల్లి బుజ్జిబాబు మరియు అధిక సంఖ్యలో జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## విజ్ఞానాన్ని సమాజ శ్రేయస్సుకే ఉపయోగించండి...ఎమ్మెల్యేధూళిపాళ్ళ



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : నేటి విద్యార్థులు విజ్ఞాన శాస్త్రాన్ని , సాంకేతికతను సమాజ శ్రేయస్సుకే వినియోగించాలని,దుర్వినియోగం చేయొద్దని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగుతున్న రసాయన శాస్త్ర విభాగ జాతీయ సదస్సు ముగింపు సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ విద్యాలయంలో విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ విజ్ఞానవంతులుగా, పరిశోధనలు గావించుతూ శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు.గతం కంటే ఇప్పుడు విజ్ఞాన శాస్త్రం ఎంతో అభివృద్ధి చెందిందని విద్యార్థులు విజ్ఞాన శాస్త్ర పరిజ్ఞానం సాంకేతికత తో పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు.టామ్ జానియా నుండి వచ్చి కీలక ఉపన్యాసం అందించిన ఆచార్య




ఎస్ బి నంబూరి ని ధూళిపాళ్ళ ప్రశంసించారు.ఆచార్య నంబూరి శాస్త్రీయ పరిశోధనలను,కృషిని ఆయన అభినందించారు.విజ్ఞాన వంతులైన శాస్త్ర వేత్తలను ఇలాంటి సదస్సులకు ఆహ్వానించిన సదస్సు సంచాలకులు ఆచార్య ఎమ్ సుబ్బారావు ని అభినందించారు.భవిష్యత్తు లో మరిన్ని సదస్సులు విద్యార్థులకు ఉపయోగపడేలా నిర్వహించాలని తెలిపారు.ఈ సదస్సులో విశ్వవిద్యాలయ తాత్కాలిక ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర రావు, రెక్టార్ ఆచార్య రత్న షీలా మణి, రిజిస్ట్రార్ జి సింహాచలం, పాల్గొని శాసన సభ్యుల చేతుల మీదుగా సదస్సు ధ్రువీకరణ పత్రాలను అభ్యర్థులకు అందించారు.ఈ సదస్సులో కృష్ణా యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య ఎమ్ వి బసవేశ్వర రావు, ఆచార్య ఎమ్ సు,బ్బారావు, ఆచార్య డి రామ్ చంద్రన్, ఆచార్య వి వెంకటేశ్వర్లు, ఆచార్య పి బ్రహ్మాజీ,అధ్యాపకులు బాలమురళి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని అన్ని షెడ్యూల్ రంగాల్లో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికుల కనీస వేతనాల సవరణపై చర్చ....

### తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి

### చైర్మన్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన నాలుగవ బోర్డు సమావేశం....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం: మార్చి 4. హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి నాలుగవ సమావేశం మంగళవారం కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంలోని ఛైర్మన్ చాంబర్లో జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ బి. జనక్ ప్రసాద్ అధ్యక్షత వహించారు.సమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలోని అన్ని షెడ్యూల్ రంగాల్లో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికుల కనీస వేతనాల సవరణపై చర్చ జరిగింది. కార్మికులు, యజమాన్య ప్రతినిధులు సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ప్రధాన సభ్యులు: కనీస వేతన కార్యదర్శి శ్యామ్ సుందర్ జాజు, కార్మిక ప్రతినిధులు ఎస్. నరసింహా రెడ్డి, పిచ్చి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్ యూసుఫ్, రాజు ముదిరాజ్ యజమాన్య ప్రతినిధులు మీళా జయదేవ్, నర్ర రవి కుమార్, బాసాని చంద్రప్రకాశ్, ప్రొఫెసర్ రవి, ప్రొఫెసర్ వాసంతి పాల్గొన్నారు . కార్మికుల ఆర్థిక స్థితి మెరుగుపడేలా వేతన సవరణ అవసరమని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. సమావేశంలో వివిధ అంశాలపై చర్చించాక, రెండు వర్గాల మధ్య ఓ అంగీకారానికి చేరుకున్నారు. వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులకు సముచిత వేతనం అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని మండలి తీర్మానం చేసింది . సిఫారసులను తక్షణమే పరిశీలించి ప్రభుత్వ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు . అలాగే సవరిస్తున్న వేతన వ్యవస్థ రాష్ట్రవ్యాప్తంగా వేలాది కార్మికులకు లబ్ధి చేకూర్చేలా ఉంటుందని, ఇది కార్మికుల ఆర్థిక భద్రతను, సామాజిక సంక్షేమాన్ని మరింత బలోపేతం చేస్తుందని రాబోయే అతి కొద్ది కాలంలో ఇది జరగనుందని తెలిపారు.

## బాలికలు విద్యతో పాటు ఆటల్లోనూ చురుగ్గా ఉండాలి ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు



వేటపాలెం ( జనం రిపోర్టర్ ) : బాలికలు విద్యతో పాటు ఆటల్లోనూచురుగ్గా ఉండాలని ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలోని పందిళ్ళపల్లి జడ్పీ హైస్కూల్ లో విద్యార్థిని లకు బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. యోగ, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల లో గాని, సమాజంలో గాని, మీ పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, ఏమైనా సమస్యలు ఎదురైనా, మీరు ఏమాత్రం భయపడకుండా, ధైర్యంగా 112 కి ఫోన్ చేసినట్లయితే, వెంటనే పోలీస్ శాఖ మీకు రక్షణ కల్పించి, మీ పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిని శిక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెడ బలిమి శేఖర్ రావు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ చెరుకూరి రాంబాబు, స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహనరావు, శంఖం లలితా పరమేశ్వరి ఉమ్మిటి వేణుగోపాలరావు, కర్ణ నాగేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఘన విజయాన్ని సాధించిన అభ్యర్థి మల్కా కొమురయ్య...

### విజయోత్సవ సంబరాలలో పాల్గొన్నా బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 04. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గంలో బీజేపీ మద్దతుతో పోటీ చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య ఘన విజయాన్ని సాధించిన సందర్భంగా, బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో... మంగళవారం గోదావరిఖని చౌరస్తాలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయ మిత్రులు, అభిమానులు పాల్గొని విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్వీట్స్ పంపిణీ చేస్తూ, బాణాసంచా పేల్చి ఆనందోత్సాహంతో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, ఉపాధ్యాయ మిత్రులు చూపించిన ఆత్మీయతకు, బీజేపీ అభ్యర్థికి అందించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. మల్కా కొమురయ్య విజయం ఉపాధ్యాయ సమాజం ఆశయాలకు ప్రతిబింబంగా నిలుస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం



ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు, విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి ఉంటుంది అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో... ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ మచ్చ విశ్వాస్, మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, కోడూరు రమేష్, మిట్టపల్లి సతీష్, బిజెపి నాయకులు తోట కుమారస్వామి, తడగొండ నరసయ్య, అందే రాజ్ కుమార్ చారి, పెండ్యం సత్యనారాయణ, మామిడి వీరేశం, జనగామ శివరాం, పంగ రవి, బాషబోయిన వాసు, బియ్యాల మహేందర్, మాదారబోయిన రాకేష్, ఇరుగురాల శివకుమార్, కన్నూరి భాస్కర్, జక్కన్న బాలు , మెరుగు శ్రీనివాస్, ఆకాష్ గౌడ్, అయితే పవన్, ప్రవీణ్, గంగరాజు, హర్ష గుండెబోయిన సతీష్ ,కందుల సంతోష్, కందుల పుష్పలత, పద్మ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి డిపో నుండి అరుణాచల క్షేత్రానికి ప్రత్యేక బస్సులు



వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :అరుణాచల గిరి ప్రదర్శన చేసే భక్తులకు వనపర్తి ఆర్టిసి డిపో మేనేజర్ శుభవార్త తెలిపారు. పౌర్ణమి సందర్భంగా వనపర్తి డిపో నుండి అరుణాచల గిరి కి ఈనెల 12వ తేదీన రాత్రి ఎనిమిది గంటలకు సూపర్ లగ్జరీ బస్సులు బయలుదేరుతున్నట్లు డిపో మేనేజర్ బి వేణుగోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సులు ఈనెల 12న బయలుదేరి 13వ తేదీన కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనానంతరం 14వ తేదీన అరుణాచల గిరికి చేరుకుంటుందని తెలిపారు. అరుణాచల గిరి ప్రదర్శన అనంతరం సాయంత్రం అక్కడి నుండి బస్సు బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 4 గంటలకు వనపర్తికి చేరుకుంటుందని డిపో మేనేజర్ తెలిపారు. ఆసక్తిగల భక్తులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు దీనికి సెల్ నెంబరు 94990696971 ను సంప్రదించాలని ఆయన కోరారు.

## నార్పల జనసేన ఆద్వర్యం లో ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



నార్పల(జనం రిపోర్టర్) : శింగనమల నియోజకవర్గం నార్పల మండల జనసేన పార్టీ నాయకులు 12వ ఆవిర్భావ దినోత్సవ గోడపత్రికలను సింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ సాకే మురళి, జిల్లాకమిటీ సభ్యుల ఆద్వర్యం లో ఆవిష్కరించడం జరిగింది. మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా జనసేన పార్టీ వేదికగా ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశామని ఈసారి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉత్సవం చేసుకుందామన్న జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు తో జనసేన కార్యకర్తలు పవన్ కళ్యాణ్ గారి అభిమానులలో కొత్త ఉత్సాహం ఉద్రూతలూగుతోందన్నారు .ఆవిర్భావము నుండి అభివృద్ధి వరకు తోడుగా ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సభలో పాల్గొని వేడుక చేసుకోవాలని సూచించారు. మునుపెన్నడూ చూడని విధంగా మన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే సభగా ఈ 12వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుందామని , ప్రతి ఒక్క జన సైనికుడు, వీర మహిళలు ,పవన్ కళ్యాణ్ అభిమానులు పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ లో జరిగే ఆవిర్భావ సభకు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే మురళీకృష్ణ ,జిల్లా కార్యదర్శి చప్పాచంద్రా, జిల్లా సంయుక్త కార్యదర్శులు పురుషోత్తం రెడ్డి మరియు కృష్ణమూర్తి, నార్పల మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ, ఉపాధ్యక్షులు దాడి తోట శివయ్య, నాయకులు అశ్వత్ రెడ్డి, వినోదం నారాయణస్వామి ,సాకే రాజు ,శ్రీధర్ బాబు,కుల్లాయప్ప,వినోదంలోకేష్ ,నాగరాజు యం . కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## : వెంకట్ వకుళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దానం శిబిరం ఏర్పాటు....



నార్పల(జనం రిపోర్టర్) : రక్త దానం ప్రాణ దానమని ఆపదలో ఉన్న వారికి ప్రతి ఒక్కరు రక్తం దానం చేసి ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని టీడీపీ జిల్లా నాయకులు అలం వెంకట నరసానాయుడు తెలిపారు.నార్పల మండల కేంద్రంలోని అలం కాంప్లెక్స్ లోని టీడీపీ పార్టీ ఆవరణలో వెంకట్ వకుళ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.వెంకట్ వకుళ ఫౌండేషన్ పిలుపు మేరకు దాదాపు 417 మంది స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేసినట్లు ఎన్టీఆర్ ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించడం అభినందనీయం అన్నారు. పుట్టిన రోజు వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు




చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల సహాయార్థం కోసం మా వంతుగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.రక్తం కోసం అనేక మంది పేదప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు, ప్రజల అవసరాల కోసం నిరంతరం రక్తదాన శిబిరాలు కొనసాగిస్తానని అకాంక్షించారు.రక్తం దానం చేయడం అంటే మరొకరి ప్రాణాన్ని కాపాడటమేనని అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని అలాంటి దానాన్ని చేయడానికి ముందుకు వచ్చిన దాతలకు పేరుపేరునా అభినందనలు తెలిపారు.రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు, ప్రసంశాపత్రాలు వెంకట్ వకుళ ఫౌండేషన్ చైర్మన్ అలం వెంకట నరసానాయుడు చేతులు మీదుగా అందజేశారు.ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రతినిధి మాట్లాడుతూ వేసవికాలంలో ఎవరు కూడా రక్తదానం ఇవ్వడానికి ముందుకు రారు కానీ ఇలాంటి సమయంలో కూడా దాదాపు 417 మంది రక్తదానం ఇవ్వడం చాలా సంతోషకరమని ట్రస్ట్ ప్రతినిధి రవి తెలిపారు.

## బిఆర్ఎస్ నుండి టిఆర్ఎస్ (డి) పార్టీలో చేరిన, సీనియర్ నాయకులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు....




రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 04. ఇటీవలే భారత రాష్ట్ర సమితి పార్టీకి రాజీనామా చేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు, టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో.. హైదరాబాద్ లో పార్టీ అధ్యక్షులు నరాల సత్యనారాయణ నివాసంలో ఏర్పాటు చేసిన, పార్టీ ప్రత్యేక కార్యక్రమంలో అనంద్ బాబుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా గోదావరిఖని చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ బాబు గత 24 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో 2001 నుండి కేసీఆర్ తో పనిచేసి, రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తులు తమ పదవులకు రాజీనామా చేసి, టిఆర్ఎస్ డి పార్టీలోకి రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో తెలంగాణ ఉద్యమ కారులకు, నాయకులకు సముచిత స్థానం కల్పించనున్నట్లు తెలిపారు. కొత్తగా ఏర్పాటు అయిన టిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం పార్టీలో చేరిననేతలకు తగిన గుర్తింపు ఇవ్వనున్నట్లు తెలియజేశారు. రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యలపై, టిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ (డి) పార్టీ నాయకులు తోడేటి శంకర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రమేష్, పార్టీ యూత్ స్టేట్ సెక్రటరీ జనరల్ ఈదునూరి నర్సింగ్, నాయకులు మామిడిపల్లి శ్రీనివాస్, శివ, చిలుముల సంతోష్,తాటికొండ రమేష్ లతోపాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## సింగనమల విద్యారంగ సమస్యలను అసెంబ్లీ వేదికగా మాట్లాడినందుకు ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు



సింగనమల(జనం రిపోర్టర్) :ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి రాచేపల్లి సూర్య ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరిఅసెంబ్లీ వేదికగా సింగనమల నియోజకవర్గ విద్యారంగ సమస్యలపై గళం వినిపించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ,కి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచేపల్లి సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షుడు తరిమెల గిరి మాట్లాడుతూ..!దశాబ్దాలుగా విద్యారంగంలో అత్యంత వెనుకబడిన సింగనమల నియోజకవర్గం సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ సమావేశాల వేదికగా విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గత నెల 19వ తేదీన ఎమ్మెల్యే శ్రావణ శ్రీ కి వినతిపత్రం అందించామన్నారు. అందులో భాగంగా సింగనమల నియోజకవర్గం లోని సింగనమల మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయించాలని, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రహరీ గోడల నిర్మాణం చేయించాలని, గత ప్రభుత్వం లో అవినీతి జరిగిన నాడు నేడు పనుల మీద విచారణ జరిపించి చర్యలు తీసుకుని తిరిగి ఖర్చు చేయించాలని, కేజీబీవీలు, మోడల్ స్కూల్ లకు సంబంధించి సీట్ల సంఖ్య పెంచాలని, గార్లదిన్నె మండలంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు, అదనపు గదులు నిర్మించాలని మంత్రి లోకేష్ ,తో, అలాగే అసెంబ్లీ వేదికగా విద్యారంగ సమస్యలపై గళం వినిపించాలని కోరమని అన్నారు. అందుకు అప్పుడు ఎమ్మెల్యే , స్పందించి తప్పకుండా అసెంబ్లీ వేదికగా ఈ సమస్యలపై విద్యామంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటని నిలబెట్టుకుంటూ అసెంబ్లీ వేదికగా సింగనమలలోని విద్యారంగ సమస్యలను విద్యాశాఖ మంత్రి , దృష్టికి తీసుకెళ్లారని అన్నారు. సమస్యల పట్ల స్పందించిన ఎమ్మెల్యే ,కి ఎస్ఎఫ్ఐ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అలాగే సంబంధిత సమస్యలను త్వరగా పరిష్కరించేలా చొరవ చూపాలని కోరారు.

## పట్టబద్రుల ఎమ్మెల్సీ గా గెలుపొందిన రాజశేఖరంకు అభినందనలు..వేలేరుపాడు జనసేన



వేలేరుపాడు ( జనం రిపోర్టర్ ) :ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం పీ డి ఎఫ్ అభ్యర్థి దిడ్ల,వీరరాఘవులు పై 81,063 ఓట్ల మెజారిటీతో భారీ విజయం సాధించారు.వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని వేలేరుపాడు మండల జనసేన నాయకులు ఒక సందర్భంలో తెలిపారు. ఈ సంధర్బంగా మండల అధ్యక్షులు గణేషుల ఆదినారాయణ మాట్లాడుతూ రాజశేఖరం గెలుపుకొరకు శ్రమించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతూన్నాము అని అన్నారు. అదేవిధంగా ఓటు వేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.కూటమి ప్రభుత్వం ఎనిమిది నెలల కాలంలో చేసిన అభివృద్ధి నీ చూసి గెలిపించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలేరుపాడు జనసేన నాయకులు మేచినేని సంజయ్,క్రాంతి,శివరామ్,మోహన్,సుధాకర్,భాను,వంశీ,సాయి, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న....

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు తూము రవీందర్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 04.మంగళవారం పెద్దపెల్లి కలెక్టరేట్ ఆవరణలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో పూజారిగా పనిచేసే రాఘవాచార్యులు తల్లి అనారోగ్యముతో ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించగా, ఆమెకు ఎ బి పాజిటివ్ రక్తము అవసరం ఉన్నందున, పెద్దపెల్లి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు తూము రవీందర్ కి సమాచారం ఇవ్వడంతో పెద్దపెల్లి జిల్లా, మంచిర్యాల జిల్లా, కరీంనగర్ జిల్లాలో ఎబి పాజిటివ్ రక్తము సేకరించుటకు ప్రయత్నించి, చివరకు తూము రవీందర్ కరీంనగర్ జిల్లా బాధ్యులతో మాట్లాడి, ఎ బి పాజిటివ్ రక్తము సేకరించి, రాఘవాచార్యులు తల్లి ఐన శ్రీమతి లక్ష్మీనరసమ్మ కి రక్తము ఎక్కించి ఆమె ఆరోగ్యము తొందరగా కుదుటపడి కోలుకోనుటకు పెద్దపెల్లి డాక్టర్ టి.కిరణ్ కుమార్, ఫిజీషియన్ కి అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా తూము రవీందర్, మాట్లాడుతూ "అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న" ప్రతి ఒక్కరూ రక్తదానం చేయుటకు ముందుకు రావాలని, చాలామంది రోగులు రక్తం సరైన సమయంలో అందక ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్క ఆరోగ్యవంతుడు ప్రతి రక్తపు చుక్కకు ఉన్న విలువను గుర్తించి, రక్తదానం చేసి ప్రాణాలు కాపాడి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవాచార్యులు, సీనియర్ సహాయకులు సమ్మయ్య, మరియు డాక్టర్ టి.కిరణ్ కుమార్, ఫిజీషియన్, సాయి వంశీ పెద్దపల్లి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలి



రేపల్లె ( జనం రిపోర్టర్ ) :ఆశావర్కర్స్ కు కనీసవేతనాలు చెల్లించాలని,సమస్యలు పరిష్కరించాలని మార్చి 6తేదీ చలో విజయవాడ ధర్నాని జయప్రదం చేయండి....సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ పిలుపు రేపల్లె పట్టణం క్లస్టర్ ఆఫీసర్ గారికి, మండలం పరిధిలో మొల్లగుంట,విశ్వేశ్వరం పి హెచ్ సి లో మెడికల్ ఆఫీసర్స్ కి ఆషాడే సందర్భంగా సమస్యల పరిష్కరించాలని లేని నేపథ్యంలో 6 తేదీ విజయవాడ ధర్నాలో పాల్గొంటున్నట్లు వినతి పత్రాలు అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాల్లో ఆశావర్కర్ల గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ 30 సంవత్సరాల సర్వీసు ఉంటే గ్రాడ్యుటీ చెల్లిస్తామంటూ మాట్లాడటం అంటే గ్రాడ్యుటీ ఇవ్వము అని పరోక్షంగా చెప్పటమే,ధరలు పెరుగుతున్న కనీసవేతనాలు చెల్లించటానికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవటాని నిరసిస్తూ పెరిగిన ధరలప్రకారం కనీస వేతనాలు చెల్లించాలి,కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశాలుగా మార్పు చేయాలి,ఏఎన్ఎం శిక్షణ పొందిన వారికి పర్మినెంట్ పోస్టుల భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలి. దశలవారీగా ఆశావర్కర్స్ కు ఏఎన్ఎం శిక్షణ ఇవ్వాలి,సర్టిఫికెట్స్ ఇవ్వాలి.ఆరోగ్య రంగానికి బడ్జెట్లో నిధులు పెంచాలి ఆరోగ్య భద్రతా చట్టం చేయాలి.ఎపి ఆషా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రతినిధి వర్గముతో గత 9-02-2024నా జరిపిన చర్చలలో కుదిరిన ఒప్పందాల జివోలు మరియు సర్క్యులర్స్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ విజయవాడ అలంకార్ థియేటర్ ధర్నా చౌక్ దగ్గర మార్చి6 తేదీ జరిగే ధర్నాకు పెద్ద సంఖ్యలో ఆశా వర్కర్లు హాజరుకావాలని పిలుపునిచ్చారు, వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమంలో ఆశా వర్కర్ సీనియర్ రేపల్లె మండలం అధ్యక్షురాలు సిహెచ్ వీరలక్ష్మి, నాయకులు గ్లోరీ,బుజ్జి,మల్లేశ్వరి,కమలాదేవి ఎస్తేర్ రాణి తదితరులు పాల్గొన్నారు...

# ఫోన్‌లో బెట్టింగ్, జీవితానికి సెట్టింగ్

దేవనకొండ యువతకు మట్కా శాపమా? బయటపడే మార్గముందా?

- ఆన్లైన్ మట్కా - యువతను ముంచేస్తున్న మాయా మహాజాలం!
- ఒక క్లిక్‌తో కోటీశ్వరుడు? లేక జీవితమే శూన్యమా?
- జూదం గెలిపించదు, జీవితం నాశనం చేస్తుంది!
- ఆన్లైన్ మట్కా ఆశతో మొదలై అప్పుల అగాధంలో ముగుస్తుంది!
- అమాయక కుటుంబాలను విఛ్చిన్నం చేస్తున్న మృత్యుదేవత!
- తల్లిదండ్రుల జాగ్రత్త! సెల్‌ఫోన్ గేమ్ కాదు, మీ పిల్లల భవిష్యత్తు!






దేవనకొండ -/మార్చి 04 - జనం రిపోర్టర్ : కర్నూలు జిల్లా దేవనకొండలో యువతను మాయగమనంలోకి నెట్టి నాశనం చేస్తున్న అత్యంత ప్రమాదకర వ్యసనం ఆన్లైన్ మట్కా. రోడ్డు పక్కన టీ స్టాల్స్, టిఫిన్ సెంటర్లు, హోటళ్లు, టెంపుల్స్, బస్టాండ్లు ఎక్కడ చూసినా మొబైల్ స్క్రీన్‌లో మునిగిపోయి ఆటలు ఆడే యువకులు కనిపిస్తారు. వారి చూపులు స్క్రీన్‌పై నిబద్ధంగా ఉంటాయి, చేతులు వణికేవరకు స్వైప్ చేస్తూనే ఉంటారు. ఇది కాలక్షేపం కాదు, ఆనందం కాదు ఇది కొందరు ఇంట్లో చెప్పకుండా ఫోన్‌లోని యాప్స్ ద్వారా రుణాలు తీసుకుంటున్నారు. ఆ అప్పులు తీర్చలేక ఒత్తిడికి గురవుతున్నారు. అప్పుల బాధను తట్టుకోలేక కుటుంబాలను హింసించే స్థాయికి చేరుకుంటున్నారు. కొంతమంది అప్పుల భారంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యల వరకు వెళ్తున్నారు. ఇది కేవలం వ్యక్తిగత సమస్యగా కాకుండా, సమాజాన్ని కుదిపేస్తున్న ఒక భారీ విపత్తుగా మారింది.ఈ ఆన్లైన్ జూదం వెనుక అంతర్జాతీయ ముఠాలు పని చేస్తున్నాయి.

ఓ మాయాజాలం, లెక్కలేనన్ని కుటుంబాలను వీధిన పడేస్తున్న ఓ అగ్ని గుండం. మట్కా వ్యసనం ఎప్పుడో వీధి మూలల్లో గుట్టుచప్పుడు కాకుండా సాగేది, కానీ ఇప్పుడు టెక్నాలజీ సహాయంతో ప్రతిఒక్కరి చేతిలో చేరిపోయింది. చిన్న పిల్లలు సైతం ఈ జూదపు దారిలో పడిపోతున్నారు.స్వల్ప మొత్తాలతో మొదలయ్యే ఈ మట్కా వ్యసనం, కొంత గెలిచామన్న మాయలో యువతను ఆర్థికంగా నాశనం చేసే దిశగా తీసుకెళ్తుంది. రూ.100 పెట్టి రూ.10,000 గెలిస్తే ఆ మధురానుభూతి వారిని మరింత లోతుగా ఈ మంటల్లోకి తోస్తుంది. మొదట మిత్రులు, చుట్టుపక్కల ఉన్న వారితో ఆడటం ప్రారంభించి, ఆపై క్రెడిట్ తీసుకుని, చివరికి భారీ అప్పుల్లో చిక్కుకుంటున్నారు.

టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూపుల ద్వారా బెట్టింగ్ లింకులు పంపి, యువతను వలలో పడేస్తున్నారు. మొదట కొంత డబ్బు గెలిపించి, వారి ఆశలు రెట్టింపు అయ్యేలా చేసి, తర్వాత పెద్ద మొత్తాలను పెట్టేలా ప్రేరేపిస్తున్నారు. నగదు పూర్తిగా పోగొట్టుకున్న తర్వాతే వారికి మోసపోయామని అర్థమవుతోంది. కానీ అప్పటికి చాలా ఆలస్యం అయిపోతుంది. కుటుంబాల్లో మనశ్శాంతి దెబ్బతింటుంది. తల్లిదండ్రులు, సోదరులు, సోదరీమణులు అన్నీ కలిసివచ్చే కుటుంబాలు ఈ జూదపు వ్యసనంతో విచ్ఛిన్నమవుతున్నాయి.ఈ మట్కా గుంపులు యువతను ప్రలోభాలకు గురిచేయడం కోసం చిత్తశుద్ధిలేని మాధ్యమాలను కూడా వాడుకుంటున్నాయి. ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఆకర్షణీయమైన ప్రకటనలు, డబ్బులు గెలిచినట్లుగా ఫేక్ స్టోరీలు పోస్ట్ చేసి మరింత మందిని ఉచ్చులో పడేస్తున్నాయి. అమాయక యువత ఈ లింకులపై నమ్మకం ఉంచి వారి సమయం, డబ్బు, చివరికి భవిష్యత్తును కూడా కోల్పోతున్నారు. ఈ వ్యసనంలో చిక్కుకున్న వారు ఉద్యోగ అవకాశాలను చేజార్చుకుంటున్నారు, కుటుంబ సంబంధాలను కోల్పోతున్నారు, అప్పుల ఊబిలో మునిగి చివరికి జీవితాన్ని కూడా అర్థరహితంగా మార్చుకుంటున్నారు.పోలీసులు అనేకమంది మట్కా నిర్వాహకులను అరెస్టు చేసినా, వెనుకుండే పెద్ద ముఠాలు బయటపడ్డట్టు కనిపించడంలేదు. ఆన్లైన్ ఆధునికతను అవకాశంగా మార్చుకుని, ఆన్లైన్లో నడుపుతున్న ఈ వ్యవస్థను కట్టడి చేయడం అత్యవసరం. చాలా మంది యువత ఈ వ్యసనంతో చదువును విస్మరిస్తున్నారు. తల్లిదండ్రులు పిల్లల సెల్‌ఫోన్ వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. స్కూళ్లు, కాలేజీల్లో మట్కా మాయపై అవగాహన కల్పించాలి. ప్రభుత్వం దీనిపై మరింత దృష్టి పెట్టి, కఠిన నిబంధనలను అమలు చేయాలి. ప్రత్యేకంగా ఈ వ్యసనంపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలి.ఈ జూదాల్లో ఎవరూ కోటీశ్వరులు కాలేరు. ఇది మాయాజాలం మాత్రమే. ఈ మాయలో పడితే చివరికి జీవితమే అంధకారంలోకి నెట్టబడుతుంది. దేవనకొండలోని యువత ఈ మోసపు వ్యసనాన్ని వదిలిపెట్టి, జీవితాన్ని చక్కదిద్దుకోవాలి. పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరించి ఈ మహమ్మారిని నిరోధించాలి. కఠిన చట్టాలను అమలు చేసి, ఈ అక్రమ కార్యకలాపాలకు ముగింపు పలకాలి. ప్రతి ఒక్కరూ ఈ విషయంపై అవగాహన పెంచుకుని, తమ కుటుంబ సభ్యులను, స్నేహితులను ఈ ప్రమాదకర వలయంనుంచి బయటకు తీయాల్సిన బాధ్యత అందరి పైన ఉంది సమాజం మొత్తం కలిసి దీనిపై పోరాడితేనే భవిష్యత్తు కాపాడుకోవచ్చు.

# దేశ రాజధాని ఢిల్లీలో అలరించిన అక్నాపూర్ కళాకారులు అక్నాపూర్ నుండి హస్తిన వరకు

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగువారి ఖ్యాతిని దేశ రాజధాని ఢిల్లీలో మరియు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో అజరామరం అనే తెలుగు చారిత్రాత్మక పద్య నాటకం తో ఢిల్లీ ప్రజల హృదయాలతో పాటు మన తెలుగువారి హృదయాలలో కూడా నిలిచిపోయారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ (జనం రిపోర్టర్) :మన అక్నాపూర్ వాసులు.ఈ నాటకంలో ప్రధాన పాత్రధారులుగా నటించి మెప్పించిన వారిలో మన వికారాబాద్ జిల్లా నవపేట్ మండలం అక్నాపూర్ గ్రామానికి చెందిన వారు ఉండడం విశేషం. తెలగన రచించిన కావ్యాన్ని అంకితం తీసుకునే అమీన్ ఉల్ ముల్క్ ( అమీర్/న్ ఖాన్) పాత్రలో కవి, రచయిత,తన తండ్రి అనంతరం భాగవతాలు నేర్పే పంతులుగా, సంగీత సాహిత్యాల పట్ల ఎనలేని అభిమానం గలవారు ,పీరంచెరువు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్నటువంటి తలారి ఆశీర్వాదం నటించి, తన శ్రావ్యమైన కంఠం తో తెలుగు భాషా గొప్పతనాన్ని చాటి చెప్పే పద్యాలతో పాత్రకు తగ్గట్టు చక్కని రూపంతో ప్రేక్షకులను అలరించారు. అలాగే గోల్కొండ నవాబు ఇబ్రహీం పాదుషా చే సత్కారం పొందినటువంటి ఆసూరి మరింగంటి సింగరాచార్య పాత్రలో ,సంగీత సాహిత్యాల పట్ల అభిరుచిని కలిగినటువంటి వారు,ప్రభుత్వ పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు తలారి సురేష్ తన మధుర స్వరంలో చక్కని రాగాలను ఒలికిస్తూ వినసొ%శీ%పుగా పద్యాల ఆలాపన చేసి అందరి హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారుఇక కథానాయకుడైన తెలగన యొక్క ప్రియురాలి పాత్రలో అలరించి, అందరిని మెప్పించిన యామిని పాత్రలో పసుల మాణెమ్మ మాణయ్య దంపతుల పుత్రుడు హనుమంతు ప్రైవేటు పాఠశాల్లో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ,అటు సంగీతంలో తబలను అభ్యసిస్తూ,నటనపై ఆసక్తిని కలిగి పాత్రానుగుణంగా నటించి, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఆడవారు సైతం ముక్కున వేలేసుకునే రీతిలో మాట, పాట ,నడక, నటనతో అందరి చేత ఔరా! అనిపించారు. స్త్రీలు స్త్రీ పాత్రలు వేసి మెప్పించడం ఒకెత్తు, ఓ పురుషుడు స్త్రీ పాత్ర పోషించి, స్త్రీల చేతనే పొగడబడడం విశేషమని ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ సుందరి అన్నారు. రాజభటుల పాత్రల్లో తలారి అనురాధ సురేష్ ల కుమారులు హరిచరణ్ ,ఋషికేశ్ లునటించారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ, ఆదిలీలా ఫౌండేషన్ ,తెలుగు సాహిత్య కళాపీఠం మరియు అనంత సాహిత్య సాంస్కృతిక వేదికల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నాటకం అజరామరమై నిలుస్తుందని ఆదిలీల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ రావు కొనియాడారు. తెలుగు సాహిత్య కళాపీఠం కార్యనిర్వహక అధ్యక్షులు ఈటెల సమ్మన్న , ప్రధాన కార్యదర్శి పట్టాల అశోక్ నటులపై ప్రశంసల జల్లులు కురిపించారు. తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి పాల్గొని ,ఈ నాటకం తెలంగాణలో 33 జిల్లాల వరకు తీసుకపోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని పాత్రధారులందరినీ అభినందించి, సత్కరించారు.నాటకంలోని ఇతివృత్తం తెలంగాణ ప్రాంతం పొట్లచెరువు నేటి పటాన్చెరువు ప్రాంత నివాసి అయినటువంటి పొన్నికంటి తెలగన నిజాంరాజు అయిన ఇబ్రహీం కుతూబ్ షాహి కాలంలో అచ్చ తెనుగు కావ్యమైనటువంటి యయాతి చరిత్ర రాసి సేనాని అయినా అమీన్ ఖాన్ కు అంకితం ఇవ్వడం, కవికి సత్కారంతోపాటు తాను వలచిన వనితనిచ్చి వివాహం జరిపించడం అనేటువంటి అంశాన్ని ఎంచుకొని తెలగన యొక్క జీవితానికి కొన్ని కల్పనలు జోడించి నవరసభరితంగా నాటకాన్ని తెరకెక్కించారు బహుముఖ ప్రజ్ఞాశాలి, అభినవ దాశరథి బిరుదాంకితులు దోరవేటి చెన్నయ్య . ఈ నాటకానికి లాలిత్య భరితమైన రాగాలను ఎంచుకొని భావానకూలమైనటువంటి రాగాలని సమకూర్చి అద్భుతమైన సంగీతాన్ని అందించారు మల్కానెల్లి లాల్ రెడ్డి. తన ప్రతిభతో అదనపు జోడింపులు చేస్తూ సంగీతాన్ని మరింత రక్తి కట్టించారు. కీబోర్డ్ పై శంకర్.ఈ నాటకం ఖండాంతరాలకు వ్యాపించి,తెలుగువారి కీర్తి ని చాటాలని పలువురి ప్రముఖుల ఉవాచ. దానికి అనుగుణంగానే రాబోయే రోజుల్లో మలేషియా సింగపూర్లలో కూడా ఈ ప్రదర్శన ఉంటుందని దర్శకులుదోరవేటి అన్నారు. అలాగే మన అక్నాపూర్ ఊరి ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాప్తి చేస్తూ ముందుకు సాగుతున్నటువంటి మన గ్రామ కళాకారులకు కూడా అభినందనలు తెలియజేద్దాం.

# సారా రహిత గ్రామంగా గుడి కాయలంక



రేపల్లె. ( జనం రిపోర్టర్ ) :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా రేపల్లె మండలం లో గుడికాయలంక గ్రామం సి క్యాటగిరి ఉన్నందున "సారా రహిత గ్రామం" గా చేయడానికి గ్రామ సచివాలయం లో అవ గహన సదస్సు ఏర్పాటు చేయడమైనది, మరియు గ్రామం లో ర్యాలీ నిర్వహించడం జరిగింది.కార్యక్రమం లో బాపట్ల జిల్లా అసిస్టెంట్ ఎక్సజ్ సుపరింటెండెంట్ బి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు, మరియు ఎక్సజ్ సీఐ దివాకర్, ఎస్సై రాజశ్రీ,ఎన్ఫోసెమెంట్స్ సీఐ రామారావు,గుడికాయలంక పంచాయతి కార్యదర్శి నాగేశ్వరరావు, వీఆర్వో హరీష్, మహిళా పోలీస్ శ్రావణి, పేరం విష్ణు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.తదుపరి ప్రోహిబిషన్ అండ్ ఎక్సజ్ స్టేషన్ సందర్శించి సిబ్బంది కి నవోదయం 2.0 కార్యక్రమం, ఎక్సజ్ శాఖ క్రైమ్ పై తగిన ఆదేశాలు ఇవడమైనది.

## విద్యార్థులందరూ లక్కంతో ముందుకు సాగాలి అనగాని

రేపల్లె ( జనం రిపోర్టర్ ) :రేపల్లె నియోజకవర్గం నగరంలోని ఎస్ వి ఆర్ ఎం కళాశాల 56వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ రేపల్లె నియోజకవర్గంలో ఎస్ వి ఆర్ ఎం కళాశాల ఎంతో మంది విద్యావంతులను తయారు చేసింది. విద్య చాలా మందికి దూరంగా ఉన్న కాలంలో ఈ కాలేజీ ఆ లోటును భర్తీ చేసింది. విద్యార్థులందరూ లక్ష్యంతో ముందుకు సాగాలి. ఇంటర్మీడియట్ సమయంలోనే స్పష్టంగా లక్ష్యాన్ని ఏర్పచుచుకోవాలివిద్యార్థులు మత్తు పదార్థాల జోలికి అసలు పోవద్దు...వాటి నుండి మీ భవిష్యత్తును కాపాడుకోండిరాష్ట్రంలో అత్యున్నత విద్యా ప్రమాణాలు నెలకొల్పెందుకు విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కష్టపడుతున్నారు. రాష్ట్ర పున: నిర్మాణం కోసం రాత్రింబవళు కష్టపడుతున్న సీఎం చంద్రబాబుకు మనమంతా మద్దతుగా నిలవాలి. ఎస్ వి ఆర్ ఎం కళాశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని అన్నారు అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు

## పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం.. జిల్లా పిడి విజయలక్ష్మి.



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం పాత పొన్నూరు అంగనవాడి కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి పాల్గొని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే క్రమం తప్పకుండా చిరుధాన్యాలను తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం పాలు ,గుడ్లు, ఆకుకూరలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగనవాడి కేంద్రాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ అలేఖ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు ,బాలింతలకు, గర్భిణీలకు వైద్య పరీక్షలు అందించడమే కాకుండా ఉచితంగా కాన్పులు చేస్తామని అంగన్వాడీ కేంద్ర పరిధిలో ఉన్న లబ్ధిదారులు వైద్య సేవలను వినియోగించుకునే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.వినియోగించుకోవాలని కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాధాన్యతను ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సరికొండ వెంకటరమణ వివరించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ శ్రీవాణి, సూపర్వైజర్ శ్యామల ,సి ఓ సువార్తమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ ఆటలు పోటీలు నిర్వహించారు . గెలుపొందిన వారికి ఈ నెల 8వ తేదీనబహుమతులు ప్రధానం చేస్తావని సిబ్బంది తెలిపారు.

## తాగునీటి సమస్యను తీర్చాలని బిందెలతో రోడ్డుపైకి వచ్చిన మహిళలు



గుడిబండ ( జనం రిపోర్టర్ ) :మండల పరిధిలోని జమ్మలబండ బస్టాండ్ లో జె గొల్లహట్టి సమీపంలో తాగునీటి సమస్య ఎక్కువ ఉండడంతో మంగళవారం మహిళలు బిందెలతో రోడ్డుపై బైఠాయించారు.మా కాలనీలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కావున ఉన్నత అధికారులు చొరవ తీసుకొని వెంటనే జమ్మలబండ గొల్లహట్టి కాలనీలో తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో మండల పరిషత్ కార్యాలయాన్ని బిందెలతో ముట్టడిస్తామని తెలిపారు.ఈ క్రమంలో పంచాయతీ కార్యదర్శి చక్రవర్తిని వివరణ కోరగా 2రోజులో సమస్య పరిష్కారిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీలర్ నాగరాజు,గోవింద, ఈరన్న, గోవిందరాజు,కరియన్న, చిత్తప్ప,శ్రీనివాస్,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు జన్మదిన సందర్భంగా శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పుట్టినరోజు సందర్భంగా ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అదేవిధంగా హనుమాన్ దేవాలయములో అర్చకులు వేదాంతం పార్థసారదిచార్యులు వేదాంతం కృష్ణమూర్తి చార్యులు ఆధ్వర్యంలోప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 66 అధ్యక్షులు కనపర్తి కిరణ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, మాజీ దేవస్థానం చైర్మన్ లు జన్ను రవీందర్, అరెల్లి వెంకటస్వామి,మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దమ్మ నరసింహారావు,పోతరాజు ప్రభాకర్,కోడెల మురళి, మూల తిరుపతి, గొర్రె రమేష్, వేల్పుల సంపత్, బిగుళ్లా సురేష్, పెద్దమ్మ సురేష్, జన్ను అశోక్,వల్లాల గంగన్న, గరిగా రాజు,వెలిషోజు సురేష్, మహిళా నాయకురాలు పల్లకొండ అనుష తదితరులు పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యేని వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురండి...! కేజీబీవీ విద్యార్థులను పరామర్శించిన చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్...!

### విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్యం ఆరా...! చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీం భరత్...!



/ మార్చి 4 వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ( జనం రిపోర్టర్ ) : నవాబుపేట కేజీబీపీ పాఠశాలలో ఉన్న విద్యార్థులను ఎలుకలు కరిచిన విషయం తెలుసుకొని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భరత్ నవాబ్ పేట్ మండల కమిటీ సభ్యులు,నాయకులతో కలిసి పాఠశాలకు వెళ్లి విద్యార్థుల ఆరోగ్య ఎలా ఉందని,ఎలుకలు ఎలా వచ్చాయని ఉపాధ్యాయులను,ఎంఈఓను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎలుకలు కరిచిన



విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్యం పట్ల ఏదైనా ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.ముఖ్యంగ పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సంజీవ్



రెడ్డి,మాజీ ఎంపిటిసి ఎక్బాల్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్,నాయకులు కర్ణం రఘు, గణపురం ప్రసాద్,బందయ్య గౌడ్, లక్ష్మణ్ ,అశోక్, శ్యామ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు...

## ఎన్నికలలోనైనా కూటమి అభ్యర్థుల విజయం



బాపట్ల జిల్లా :- ( జనం రిపోర్టర్ ) : నూతన కృష్ణ - గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయం సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల నియోజకవర్గం నుండి ఎన్డీఏ అభ్యర్థికి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ప్రతి ఒక్క పట్టభద్రునికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.ఈ ఘన విజయంతో ఇక ముందు జరగబోయే ఏ ఎన్నికలలోనైనా కూటమి అభ్యర్థుల విజయం తథ్యం.ఎందుకంటే రాష్ట్ర ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుని ప్రతి నియోజకవర్గానికి రాష్ట్రంలో అవసరమైన నిధులను సమకూరుస్తూ అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న రథసారథి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి సాధ్యం కానిది ఏదీ లేదు. నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం. ఉమ్మడి కృష్ణ-గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలకు,మద్దతుగా నిలిచిన పట్టభద్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలియజేశారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి-సమ్మెట శివప్రసాద్



నందలూరు, ( జనం రిపోర్టర్ ) : నేటి సమాజంలో విద్యార్థులు విద్యతో పాటు అన్నిరంగాలలో రాణించాలని శ్రీ అన్నమాచార్య అకాడమీ హై స్కూల్ కరెస్పాండంట్ సమ్మెట శివ ప్రసాద్, డైరెక్టర్ మాడపూరి హేమలత పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాగిరెడ్డిపల్లి లోని శ్రీ అన్నమాచార్య స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్ కే నాలెడ్జి వారు అబాకస్ మరియు వేదిక్ మాథ్స్ లలో నిర్వహించిన జోనల్ స్థాయి పోటీలలో శ్రీ అన్నమాచార్య అకాడమీ విద్యార్థులు వివిధ కేటగిరిలలో ఎం.సుబ్రహ్మణ్యం, సీవీ.తేజశ్రీ, ఎం.యస్వంత్ ప్రథమ స్థానం సాధించగా, జోయా మెహెక్, జి. లక్షిత్ ద్వితీయ స్థానాలలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సమ్మెట ఉమా మహేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

## నంది గురు స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి...!

### తిమ్మారెడ్డి పల్లిలో నంబిగురు స్వామివారిని దర్శించుకునే ప్రత్యేక పూజలు...!

### తిమ్మారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సామ పద్మ వెంకటరెడ్డి..!!

### చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీం భరత్...!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ) : నంబిగురుస్వామి ఆశీస్సులు చేవెళ్ల నియోజకవర్గం ప్రజలపై ఉండాలని నియోజకవర్గ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం తిమ్మారెడ్డిపల్లి పరిసర ప్రాంతంలో ఉన్న నంబి గురు స్వామిని నియోజకవర్గ ఇంచార్జ్ పామేన భీం భారత్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు.నంబి గురు స్వామి ప్రజలను చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సంజీవ్ రెడ్డి,మాజీ ఎంపిటిసి ఎక్బాల్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్,నాయకులు కర్ణం రఘు, గణపురం ప్రసాద్,బందయ్య గౌడ్, లక్ష్మణ్ ,అశోక్, శ్యామ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు...

## బిజెపి విజయోత్సవ సంబురాలు



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య విజయం సాదించడంతో బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం చొప్పదండి ఎన్టీఆర్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ....ఈ విజయంతో ఉపాధ్యాయ లోకంలో బిజెపిపై ఉన్న అపారమైన విశ్వాసం,నమ్మకం మరింత బలపడిందని,ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ఏకైక పార్టీ బిజెపి మాత్రమే కాగా, మిగతా పార్టీలు పోటీ చేయడానికి కూడా ధైర్యం చేయలేకపోయాయని అన్నారు. బిజెపికి అండగా నిలిచిన తెలంగాణ ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చిన బిజెపి అండగా ఉంటుందని, కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ 317 జీవోను రద్దు చేయాలని చేసిన పోరాటాన్ని గుర్తించి ఉపాధ్యాయులు ఇంతటి చారిత్రాత్మకమైన గెలుపును అందించారని అన్నారు.తెలంగాణ ఉపాధ్యాయులందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు భైరాగోని కిట్టు గౌడ్, బిజవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేశ్, నాయకులు బత్తిని ప్రశాంత్, ఎడవెల్లి రాజారాం, జిట్ట కుమార్, చల్ల అనూష్, సిరిపురం గంగారాం, కోటగిరి ప్రశాంత్, స్వర్గం కళ్యాణ్, చీకటి పవన్, మారుతి,ఆకాశ్,మహేష్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కు చెందిన వివాహిత యువతి హైదరాబాద్ లో ఆత్మహత్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ( జనం రిపోర్టర్ ) : ఉన్నత చదువులు చదివి సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ ఏర్పడిన పరిచయం ప్రేమగా మారిన జంట ప్రేమించి, పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. పెళ్లయిన ఆరు నెలలు గడవకముందే ఇద్దరి మధ్య తరచూ గొడవలు ప్రారంభమై తీవ్ర మనస్థాపానికి గురైన భార్య ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం వికారాబాద్ జిల్లా, తోర్ మామిడి కమలాపురం ప్రాంతానికి చెందిన దేవిక (25) పుణేలో ఎంబిఏ పూర్తి చేసి నగరంలోని ఓ సాఫ్ట్ వేర్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నది. ఐఐటి ఖరగ్ పూర్ లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన మంచిర్యాలకు చెందిన సద్గుర్తి సతీష్ చంద్ర కూడా దేవిక పనిచేస్తున్న సాఫ్ట్ వేర్ సంస్థలోనే ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. ఒకే కార్యాలయం కావడంతో దేవిక, సతీష్ చంద్రల మధ్య పరిచయం ఏర్పడి, ప్రేమగా మారడంతో ఇద్దరు పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇరువైపుల పెద్దలను ఒప్పించి గత ఆగస్టు 23వ తేదీన గోవాలో వైభవంగా వివాహం చేసుకున్నారు. వివాహం అనంతరం భార్య, భర్తలు రాయదుర్గం పరిధిలోని ప్రశాంతిహిల్స్ లో కాపురం పెట్టారు. పళ్లున కొద్దిరోజులకే భార్య, భర్తల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ మధ్య కాలంలో ఇద్దరి మధ్య తరచూ గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ఇదే క్రమంలో ఆదివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో దేవిక, సతీష్ చంద్రలు ఇంట్లో గొడవ పడ్డారు. దీంతో మనస్థాపానికి గురైన దేవిక తన గదిలోకి వెళ్లి లోపలి నుంచి గడియ పెట్టుకుంది. శతీష్ చంద్ర సైతం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి అర్ధరాత్రి 12 గంటల తరువాత తిరిగి వచ్చాడు. అప్పటికీ దేవిక గది తలుపులు పెట్టి ఉండడంతో తలుపు తట్టి చూడగా, లోపలి నుంచి గడియపెట్టి ఉండడంతో నిద్రపోయిందని భావించి తనగదిలోకి వెళ్లి నిద్రపోయాడు. తెల్లవారు జామున లేచిన సతీష్ చంద్ర మరోసారి దేవిక గది తలుపుతట్టినా స్పందించలేదు. ఉదయం పనిమనిషి వచ్చి తలుపుకొట్టినా దేవిక తలుపు తీయలేదు. మరోవైపు ఉదయం 10 గంటలకు దేవిక ఆఫీసుకు వెళ్లాల్సి ఉండగా, అప్పటికీ తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చిన సతీష్ చంద్ర గది తలుపులు బద్దలుకొట్టి చూడగా, గదిలో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని కనిపించింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు మృతురాలి తల్లి రామలక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా కట్నం కోసం తరచూ శతీష్ చంద్ర వేదించడంతోనే తన కుమార్తె మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లి పోలీసులకు పిద్యాదు చేసింది.

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకున్నదని, ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి, క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిది ( జనం రిపోర్టర్ ) : మంగళవారము సమీకృత కార్యాలయ సమావేశము హాలు నందు ఏం పి ఓ లు ,పంచాయతి సెక్రటరి ల తో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందని , అర్బన్, రూరల్,



గ్రామా పంచాయతి లలో లే అవుట్ రేగులరైజేషన్ 25 % స్కీం పై అవగాహనా కలిపించుకొని , ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లేఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్




ద్వారా నిర్ణయిత నమూనాలో సేకరించిన దరఖాస్తులు ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి, క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. మున్సిపల్ , కలెక్టరేట్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.మండలం వారిగా పెండింగ్ ఉన్న వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు,ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, జాకీర్ అహమ్మద్, బలరం నాయక్, వెంకటయ్య, విక్రం సింహ రెడ్డి
మున్సిపల్ కమీషనర్ లు , సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ లోని న్యూ గాంధీ గంజ్ లో శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయంలో వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఆలయ ధర్మకర్త శ్రీ అర్ధ.సుధాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రెండవ రోజు వివిధ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఈరోజు పూజల్లో భాగంగా అవహిత దేవత పూజ, రుద్ర హెూమం, బలి, పూర్ణహుతి,అనంతరం అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది అదేవిదంగా రేపు చివరిరోజు సహస్ర కళాశాభిషేకం, అలంకారం మరియు రేపటి పూజ కార్యక్రమనికి విశిష్ట అతిధిగా బ్రహ్మ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు అదేవిదంగా ముఖ్య అతిధిగా తెలంగాణ శాసనసభ సభాపతి .



గడ్డం. ప్రసాద్ కుమార్ అదేవిదంగా జిల్లాకు సంబందించిన శాసనసభ్యులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో రానున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలపడం జరిగింది ఈ మహెూత్తర కార్యక్రమంలొ భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనవలసినదిగా సుధాకర్ రెడ్డి ఆహ్వానం తెలపడం జరిగింది

## విజయం సాధించిన పట్టబద్రుల ఏం యల్ సి గా పేరాబత్తుల రాజశేఖరం కు అభినందనలుతెలిపిన బీజేపీ నాయకులు



వేలేరుపాడు ( జనం రిపోర్టర్ ) : ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి గా కూటమి అభ్యర్థి పేరాబత్తుల. రాజశేఖరం పీ డి ఎఫ్ అభ్యర్థి వీరరాఘవులు పై 81,063 ఓట్ల మెజారిటీతో భారీ విజయం సాధించారు.వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని వెలేరుపాడు బీజేపీ పార్టీ మండల నాయకులు తెలిపారు. ఈ సంధర్బంగా మండల బీజేపీ పార్టీ నూతన అధ్యక్షులు ఓలేటి. బాలకృష్ణ ( నాగ దుర్గ అనిల్ )ప్రధాన కార్యదర్శి సారె. బాబ్జి , నాయకులు ములకలపల్లి. నరసింహారావు మాట్లాడుతూ రాజశేఖరం గెలుపుకొరకు శ్రమించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతూన్నాము అని అన్నారు. అదేవిధంగా ఓటు వేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.కూటమి ప్రభుత్వం ఎనిమిది నెలల కాలంలో చేసిన అభివృద్ధి నీ చూసి గెలిపించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలేరుపాడు బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు చాపర్ల. సునీత, చాపర్ల. జ్యోతి, ఓలేటి. అరుణ,కాక. చంటి, మడకం. లక్ష్మి, కుంజా.చాపర్ల. నాగన్న తదితరులు పాల్గున్నారు.

## హసన్ పర్తి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో బాలల హక్కులు,బాల్య వివాహ చట్టాల పైన అవగాహనా సదస్సు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : మంగళవారం రోజున వరంగల్ అర్బన్ జిల్లా కేంద్రం లోని హసన్ పర్తి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్స్ కి షేర్ నాగో ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల హక్కులు, వివాహ చట్టాలు పైన అవగాహనా కార్యక్రమం చేపట్టంజరిగింది. ఈ అవగాహనా సదస్సులో జస్ట్ ఫర్ రైట్స్ చిల్డ్రన్ హనంకొండ షేర్ నాగో క్సమ్ ఆర్.జమున మాట్లాడుతూ బాలలు ఎదురుకుంటున్న సమస్యలు ముఖ్యం గా బాల్య వివాహాలు, బాలకార్మికులు,బడి మానివేసిన పిల్లలు,బాలలపై లైంగిక వేధింపులు మరియు అక్రమ రవాణా మొదలగు సమస్యలు వాటి పరిణామాలు వివరించారు,వాటికీ సంబదించిన చట్టాలను పిల్లలకు తెల్పి,పిల్లలు అన్ని రంగాలలో ముందు ఉండాలని దాని కోసం చదువు పైన ఇష్టం పెంచుకొని వారు ఆ దిశగా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలి అని, బాలలకు హక్కులను అనగా జీవించే హక్కు,రక్షణ పొందే హక్కు,పాల్గొనే హక్కు,అభివృద్ధి చెందే హక్కులను వివరిస్తూ బాధ్యతలను గురించి వివరించారు.హక్కులకు భంగం కలిగి నప్పుడు బాలలకు ఉన్నా చట్టల ద్వారా రక్షణ పొందాలని,టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చెయ్యాలని చెప్పారు. అదేవిధంగా క్సమ్ జగన్ మాట్లాడుతూ పిల్లలు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని,అపరిచితులను నమ్మవద్దు అని తెలిపారు.ఈ కార్యక్రమం లో షేర్ నాగో ప్రతినిధులు జమున,జగన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్స్ కృతిక రెడ్డి, ప్రహసీత్, భరత్ రెడ్డి,భార్గవి, విజయ రెడ్డి, మానస, సాయి శ్రీ, మెవినా, రుతమ్మ మరియు ఆశ వర్కర్స్, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు



రాజవొమ్మంగి, ( జనం రిపోర్టర్ ) : : ఉభయగోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ గా 77461 ఓట్ల మెజార్టీ తో అఖండ విజయం సాధించిన పేరాబత్తుల రాజశేఖరం కి హృదయపూర్వక శుభాకాంక్షలు రాజవొమ్మంగి మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయానికి మా నియోజకవర్గంలో పూర్తి అండదండలు అందించి అహర్నిశలు శ్రమించి కష్టపడి ప్రచారం నిర్వహించి, కేడర్ తో పనిచేయుటకు దిశానిర్దేశం చేసిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ కు,నియోజకవర్గ పరిశీలకులుకు,ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులకు,మాజీ ఎమ్మెల్యే లకు ,మండల అధ్యక్షులు కు,నియోజకవర్గంలో నిద్రాహారాలు మాని నిత్యం ఓటర్లను కలుసుకుని ఓటు అభ్యర్థించిన ఎన్డీఏ కూటమి నాయకులకు,కార్యకర్తలకు ,ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇన్చార్జి లకు,బూత్ ఇన్చార్జి లకు, ఓటు వేసిన ఓటర మహాశయులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

## ఆదిత్య డిజిహై స్కూల్ లో ఘనంగా ఫేర్ వెల్ వేడుకలు సీతమ్మ తల్లి గెటప్ లో అలరించిన చిన్నారి అద్వైత కాందారి



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని ఆదిత్య డిజి హై స్కూల్ లో ఫేర్ వెల్ వేడుకలు పాఠశాల ప్రిన్సిపాల్ రజిత రాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్యతిథులుగా మండల విద్యాశాఖాధికారి ఎర్ర రాజిరెడ్డి,పాఠశాల ఫౌండర్ చైర్మన్ కట్కూరి రాజిరెడ్డి, సంస్కృతాంధ్ర విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ సతీష్, నీట్ ప్రొఫెసర్ శ్యామ్ లు హాజరై మాట్లాడుతూ ఆదిత్య డిజి హై స్కూల్ విద్యార్థినీ విద్యార్దులకు నాణ్యమైన విద్యనందిస్తున్న పాఠశాలని, చదువుతో పాటు సంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో పాటు,యోగా, కరాటే తదితర అంశాలపై అవగాహన పెంపొందిస్తూ విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించడంలో వుండటం, విద్యార్థినీ, విద్యార్దులకు విద్యావిధానంలో పాఠశాల ఉపాధ్యాయులు అహర్నిశలు శ్రమించి కష్టపడి విద్యాబోధన చేస్తున్నారని కొనియాడారు. అనంతరం విద్యార్థినీ విద్యార్దులు రాణిరుద్రమదేవి, సీత రామచంద్రులుగా, లక్ష్మణ భరతులుగా, అమ్మ వారీగా, రైతులుగా తదితర నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, రాధ, రమ్య, వసుమతి, లావణ్య, నజీమ్, కవిత, రవళి, జ్ఞానేశ్వర్, కిరణ్, సిబ్బంది బషీర్ అహ్మద్, అనిల్, నరేష్, నాగరాజు, శివ, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన



నార్పల మండల ( జనం రిపోర్టర్ ) : కేంద్రంలో విద్యాశాఖ కార్యాలయం యందు మంగళవారం ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓలు క్రిష్ణయ్య,నారపరెడ్డి ఆధ్వర్యంలో నార్పల ఎస్సై సాగర్ బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఎంఈఓ లు మరియు ఎస్సై సాగర్ మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. మైనర్ బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్స్ చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని తెలిపారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. బాల్య వివాహం నేరం చట్టం ప్రకారం శిక్షార్హులు, బాల్య వివాహం చేసిన.. చేసుకున్న.. ప్రోత్సహించిన రెండేళ్ల జైలు లక్ష రూపాయల జరిమానా అనే నినాదాలతో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 యమ్. క్రిష్ణయ్య, ఎంఈఓ 2 నారపరెడ్డి, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## తాటిపాముల రమేష్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, వాటర్ బాటిళ్లు పంపిణీ... వ్యక్తిత్వ వికాస శిక్షణ...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 04. పాలకుర్తి మండలం కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి తాటిపాముల రమేష్ తన పుట్టినరోజు సందర్భంగా.. ఆ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నోట్ బుక్స్, పెన్నులు, వాటర్ బాటిళ్లు అందజేసారు. చాక్లెట్లు పంపిణీ చేశారు. అలాగే రానున్న వార్షిక పరీక్షల దృష్ట్యా పరీక్షల భయం, ఒత్తిడిని అధిగమించడం, మెమరీ టెక్నిక్స్, టైమ్ మేనేజ్ మెంట్, పాజిటివ్ థింకింగ్ పై వ్యక్తిత్వవికాస నిపుణులు దేవి లక్ష్మీ నర్సయ్య, మేజిక్ రాజా, జావిద్ పాషా, టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్, అడ్వకేట్ గడమల్ల వరలక్ష్మి విద్యార్థులకు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా తాటిపాముల రమేష్ మాట్లాడుతూ.. తన పుట్టినరోజును తాను చదివిన పాఠశాల విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ముంజ రాజు గౌడ్, తాటిపాముల కిషన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమలాకర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ రవినందన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కూటమి అభ్యర్ధి పేరాబత్తుల రాజశేఖరం 77,421 ఓట్లతో (62.59 %) ప్రధమ ప్రాధాన్యతా ఓట్లతో భారీ విజయం



కుక్కునూరు ( జనం రిపోర్టర్ ) : ఏలూరు సర్ సిఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో పూర్తయిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ. మొత్తం 8 రౌండ్ ల లెక్కింపు జరిగింది ఈ ఎనిమిది నెలల కూటమి ప్రభుత్వం లో ప్రజలు అభివృద్ధి కే ఓటు వేసి గెలిపించినందుకు వారికి భారతీయ జనతా పార్టీ తరపున ధన్యవాదములు తెలుపుతూ మరియు అభ్యర్ధి పేరాబత్తుల రాజశేఖరం గారికి శుభాకాంక్షలు తెలుపున్నాము ఈ కార్యక్రమం లో మండల నాయకులు దొర, తూము వెంకటేశ్వర రావు, దుద్దుకూరి కృష్ణార్జున రావు, వల్లాల రాధాకృష్ణ, కారుమంచి సుబ్బారావు, మైసాక్షి రామాచారి,వేముల శేషగిరి, గంట వీరాపుల్లారవు, సున్నం రాము. పాల్గొన్నారు

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com